ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 06, అక్టోబర్ 2023 16 పేజీలు




# నేటి నుండి దళితబంధు సర్వే

## 35 మంది ప్రత్యేక అధికారుల నియామకం

## కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, ప్రభాతవార్త

జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాల్లో దళితబందు పథక అమలుకు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం

2లో...



# విషజ్వరాలతో.. ఉక్కిరి బిక్కిరి

- టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా బారిన పడుతున్న ప్రజలు
- కిక్కిరిసిపోతున్న వైద్యశాలలు
- ఫాగింగ్ చేపట్టి దోమల బెడద తీర్చాలంటున్న ప్రజలు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

విషజ్వరాల బారిన పడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇంట్లో ఒక్కరు అస్వస్థకు గురైతే ఇంటిల్లి పాది మంచం పడుతున్నారు. జ్వరాలతో ప్రజలు ప్రయివేటు, ప్రభుత్వ వైద్యశాలల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంతో విషజ్వరాల తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పొచ్చు. జలుబు, జ్వరం, దగ్గు లక్షణాలతో కూడిన విషజ్వరాలు ప్రజలను వణికిస్తున్నాయనే చెప్పొచ్చు. ముఖ్యంగా దోమల ప్రభావం అధికంగా ఉండటంతో దోమ కాటుతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే

2వ పేజీలో...

# పేదలకు వరం గృహలక్ష్మి



8వ పేజీలో...

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

- బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- ఇచ్చిన మాటను బీఆర్ఎస్ నిలబెట్టుకుంది
- కేసీఆర్‌కు అండగా నిలవాలి
- సాకారమైన పేదల సొంతింటి కల
- నియోజకవర్గ వ్యాప్తంగా మూడువేల మందికి అందనున్న గృహలక్ష్మి పథకం
- గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

పేద, సామాన్య ప్రజలకు అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన పత్రాలను గురువారం భక్త రామదాసు కళాక్షేత్రంలో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ పత్రాల పంపిణీ చేశారు.



2వ పేజీలో...

# కార్మికులకు దసరా కానుకగా రూ.711.18 కోట్ల లాభాల బోనస్

- ఈ నెల 16న ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ
- సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.53 లక్షల బోనస్

కొత్తగూడెం, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:

సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాబాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో ప్రకటించారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విధంగా గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయలలో 32 శాతంలాబల బోనస్‌ను దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.53 లక్షల వరకు లాభాల బోనస్ అందనుందని అన్నారు. సింగరేణి సంస్థ లాభాల దిశగా నడిపిస్తున్న కార్మికులకు

# జిల్లాలో 11.96 లక్షల ఓటర్లు

ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త ః

జిల్లాలో 5నియోజకవర్గాలకు సంబంధించి 11 లక్షల 95వేల 293మంది ఓటర్లు ఉన్నారని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ గురువారం అన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



16వ పేజీలో...

# ఉరి వేసుకొని యువ జంట ఆత్మహత్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలో విషాదం



3వ పేజీలో...



2 లో..

# కొండరెడ్లకు ఓటుహక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు

## - కలెక్టర్‌ను అభినందించిన కేంద్ర ఎన్నికల చీఫ్ కమీషనర్ రాజీవ్‌కుమార్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:

కొండకోనల్లో నివసించే కొండరెడ్లకు ఓటుహక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల చీఫ్ కమీషనర్ రాజీవ్‌కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని టెక్ మహేంద్రా లెర్నింగ్

## విషజ్వరాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

**(మొదటి పేజీ తరువాయి..)**

అవకాశం లేకపోలేదని వైద్యులు చెబుతున్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు. దోమల కాటుతో శరీరంపై దద్దులు సైతం తేలుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ విషజ్వరాల బారిన పడుతుండటంతో తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు పరిసర ప్రాంత ప్రజలు దోమలబెడదతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనే చెప్పొచ్చు. ఈ ప్రాంత ప్రజలను దోమకాటు నుంచి రక్షించేందుకు అధికారులు వెంటనే ఫాగింగ్ నిర్వహించాల్సిన అసరం ఎంతైనా ఉంది. ప్రజలు సైతం ఇంటితో పాటు ఇంటిపరిసరాలను, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచిస్తున్నారు. జ్వరబ బారినపడ్డవారికి దూరంగా ఉండటం మంచిదని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగలని పేర్కొంటున్నారు. జ్వరం తగ్గని పక్షంలో వైద్యుల సలహాలతో పరీక్షలు చేయించుకోవాలని పోషకాహారం మాత్రమే తీసుకోవాలని జంక్‌ఫుడ్ జోలికి వెల్లకుడదని సూచిస్తున్నారు.

# జర్నలిస్టులపై దాడులకు నిరసనగా ఐజెయు ఆందోళన



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
మీడియా ప్రతినిధులపై, మీడియా సంస్థలపై జరుగుతున్న దాడులకు నిరసనగా టి యు డబ్ల్యు జె ఐ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పథకం ప్రకారం మీడియా సంస్థలపై జర్నలిస్టులపై పాలక వర్గాల దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెడుతున్నాయని ఈ ఘటనను టియుడబ్ల్యూజె తీవ్రంగా ఖండిస్తుందని ఖమ్మంజిల్లా కమిటీ తెలిపింది. టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ అనుబంధ సంఘాల నాయకులు ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఢిల్లిలో న్యూస్క్ పోర్టల్ కార్యాలయంపై, జర్నలిస్టులపై మంగళవారం జరిగిన దాడులను విజేయు తీవ్రంగా ఖండాస్తుందని దీనికి నిరసనగా గురువారం ఖమ్మం అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమానికి సంఘం పిలుపునిచినట్లు వారు తెలిపారు. మీడియా గొంతు నొక్కడానికి జరుగుతున్న ప్రయత్నంలో భాగమే ఈ దాడులని తమకు వ్యతిరేకంగా వార్తలను ప్రచురించిన వారిని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన వారిని పథకం ప్రకారం అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారని టియుడబ్ల్యూజే ఆరోపించింది.

ఉదయం 10గంటలకు జరిగే ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు ప్రజాస్వామిక వాదులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొని ఆందోళనను జయప్రదం చేయాలని ఐజేయు విజ్ఞప్తి చేసింది. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వేంటేశ్వర్లు, ఏనుగు వేంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర బాధ్యులు సర్వనేని వెంకట్రావు, ఖదీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఖమ్మం నియోజకవర్గ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహితపై వ్యక్తి దాడి - కేసు నమోదు

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 5 – ప్రభాతవార్త:**
పాల్వంచ మండలం కిన్నెరసానికి చెందిన వివాహిత నజియా 2015లో తన భర్తతో విడిపోయి తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. అయితే తనను ప్రేమించమంటూ చింతలపూడి శివ అనే వ్యక్తి వేదిస్తున్నాడని, ఈ నేపద్యంలోనే తనపై దాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు వివరాలిలా ఉన్నాయి... కిన్నెరసానికి చెందిన వివాహిత నజియా 2015లో భర్త నుంచి విడిపోయింది. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలతో కలిసి తన పుట్టింట్లో ఉంటోంది. తనను ప్రేమించాలంటూ శివ అనే వ్యక్తి తరచూ ఇబ్బందులకు గురి చేసేవాడు. ఇద్దరికి వివాహేతర సంబంధం ఉన్నట్లు పలువురు చెప్తున్నారు. ఈ విషయం అందరికీ తెలియడంతో గొడవ జరిగింది. దీంతో ఇద్దరు మాట్లాడుకోవడం లేదు. దీంతో సదరు వ్యక్తి నజియా ఇంటికి వచ్చి తనతో మాట్లాడాలని చెప్పి లేకపోవడంతో చంపేస్తానని బెదిరించాడు. లైంగిక దాడికి యత్నించాడు. ఒప్పుకోకపోవడంతో దాడికి పాల్పడ్డాడు. చేతిపై కత్తితో దాడి చేయడంతో నజియా కేకలు వేసింది. దీంతో శివ పారిపోయాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- కలెక్టరేట్‌లో సైకిళ్ల పంపిణీ**
**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 5 – ప్రభాతవార్త:**
బాలికా విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకొఇన బాలికలు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలికలు సరైన రవాణా సదుపాయాలు లేక పాఠశాలలకు తరచూ గైర్హాజరు అవడం, తద్వారా చదువులో వెనుకబడి చివరికి బడి మానివేయడం జరుగుతుందని, దీనిని గుర్తించిన ప్రభుత్వం బాలికలకు సైకిళ్లు అందిస్తే వారు చదువుకు దూరమవ్వకుండా ఉంటారని భావించి బాలికలకు సైకిళ్లు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని వెనుకబడిన మండలాలు అయిన గుండాల,



ఆళ్లపల్లి, కరకగూడెం, పినపాక, చర్ల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 3 కిలోమీటర్ల కన్నా దూరం నుంచి పాఠశాలలకు వస్తున్న 200 మంది విద్యార్థినులకు కలెక్టర్ ఆధ్వర్యంలో రూ.15 లక్షల వ్యయంతో సైకిళ్లను అందించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సైకిళ్లను ఉపయోగించుకొని బాలికలు చదువుకు దూరం కాకుండా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై మంచి నాణ్యమైన విద్యను గడించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అదిరోహించాలని అన్నారు. డీఈవో వెంకటేశ్వర చారీ, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా కమ్యూనిటీ మొబిలిజేషన్ అదికారి సైదులు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గడప గడపకు గ్యారెంటీ కార్డు తీసుకెళ్తున్న ఎడవల్లి

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 5 – ప్రభాతవార్త:**
గడపగడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డును టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తీసుకెళ్తున్నారు. ప్రరజల సమస్యలు వింటు వారికి మనోధైర్యం ఇసూనత ముందుకు సాగుతున్నారు. అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ ధైర్యంగా ఉండాలని అన్నారు. ప్రతీ గ్రామంలో ఎడవల్లి కృష్ణకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మండల అధ్యక్షుడు సకినాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రేగళ్ల పంచాయతీలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. మునియాతండా, సూర్యాతండా, దుదియాతండా, హర్యాతండా గ్రామాల్లో ఆయన పర్యటన కొనసాగింది. గృహలక్ష్మీ కింద ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ఇల్లులేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తుందని, వరి పంటకు రూ.500 బోనస్ మహాలక్ష్మీ పథకం కింద ప్రతీ నెల రూ.2500 వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, జక్కుల శ్రీనివాస్, మహ్మద్ ఫక్రుద్దీన్, ఖాదర్, సాంబయ్య, దుబ్లో, బాలాజీ, జానకీరాం, సునావత్ మురళి, ధరావత్ రమేష్, మంజి, రూప్లా, దేవ్లా, మురళి, ధన్‌సింగ్, అశోక్‌లు పాల్గొన్నారు.

## కార్మికులకు దసరా కానుకగా రూ.711.18 కోట్ల లాభాల బోనస్

**(మొదటి పేజీ తరువాయి..)**

తరపున సీఎండీ కృతజ్ఞతలు తెలిపారు. బోనస్ చెల్లింపుపై డైరెక్టర్ (పా) బలరాం గురువారం సర్క్యూలర్‌ను జారీ చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వహించిన 46,326 మంది ఉద్యోగులకు 32 శాతం వాటా కేటాయించిన రూ.711.18 కోట్ల రూపాయలను వారు పనిచేస్తున్న గని, శాఖ ఆధారంగా లాభాల బోనస్‌ను లెక్కించి చెల్లించనున్నారు. ప్రధానంగా ఎక్కువ హాజరు ఉన్న వారికి ఎక్కువ మొత్తంలో లాభాల బోనస్ దక్కనుంది.

## నేటి నుండి దళితబంధు సర్వే

సత్తుపల్లి నియోజకవర్గంలో 25700, బోనకల్ మండలంలో 4592 దళిత కుటుంబాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియ పూర్తికి 35 మంది ప్రత్యేక అధికారులను నియమించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. నేడు ఉదయం సర్వే ప్రక్రియ ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కొండరెడ్లకు ఓటుహక్కు కల్పనకు ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్రంలో ఓటుహక్కు నమోదు, ఓటుహక్కు వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లాలోని వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలు కేంద్ర ఎన్నికల కమీషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండరెడ్లుకు ఓటు హక్కు కల్పనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు వల్ల 692 మంది ఓటుహక్కు పొందారని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఓటుహక్కు కల్పనకు ఎన్నికల సంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అశ్వారావుపేట మండలానికి చెందిన కొండరెడ్లు ప్రదర్శించిన గిరిజన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవడం పట్ల కలెక్టర్ ప్రియాంక ఆల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ త్రినాథ్‌బాబు పాల్గొన్నారు.

## డిస్మిస్ అయిన కార్మికులకు మళ్లీ నియామకం కోసం అవకాశం

**కొత్తగూడెం, అక్టోబర్ 5 – ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో పనిచేస్తూ 1.1.2019 నుంచి 31.12.2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరైనందుకు డిస్మిస్ అయిన మాజీ ఉద్యోగులను తిరిగి మళ్లీ కంపెనీలో నియామకం కోసం కంపెనీ తెలిపిన ప్రమాణాలు కలిగిన వారిని హైపవర్ కమిటీ చే రివ్యూ చేసేందుకు ధరఖాస్తు చేసుకోవాలని జీఎం పర్సనల్ హన్మంతరావు చెప్పారు. 1.4.2023 నాటికి 46 సంవత్సరాలు, అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని, డిస్మిస్ అయిన కాలానికి ముందు 5 సంవత్సరాల్లో ఏదైనా 2 సంవత్సరాలు కనీసం వంద మస్టర్లు కలిగి ఉండాలని, బదిలీ వర్కర్ అండర్‌గ్రౌండ్ కేటగిరి 1గా తిరిగి నియామకం కోసం మెడికల్ ఫిట్‌నెస్‌కు కలిగి ఉండాలని అన్నారు. ఇందుకు సంబంధించి మాజీ ఉద్యోగి చివరిసారిగా పనిచేసిన గని మూసివేయబడితే అటువంటి మాజీ ఉద్యోగులు తమ ధరఖాస్తులు ఈ నెల 31వ తేదీలోగా గనుల మేనేజర్, ఏజెంట్, ఉన్నతాధికారులను సమర్పించాలని చెప్పారు.

## 120 కేజీల గంజాయి స్వాధీనం

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 5 – ప్రభాతవార్త:**
సేమ్ సినిమాలో జరిగిన విధంగానే మనోళ్లు ప్లాన్ చేశారు... కానీ పోలీసులు దానికి బ్రేక్ వేసేశారు... అందేంటంటే... పుష్ప సినిమా తరహాలో చింతూరు నుంచి కామారెడ్డికి డోజర్ ట్రాక్టర్‌లో 120 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పాల్వంచ ఆర్టీఏ చెక్‌పోస్టు వదనద డోజర్ ట్రాక్టర్‌లో తరలిస్తున్న రూ.40 లక్షల విలువచేసే 120 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎస్సై సుమన్ తన సిబ్బందితో ఈ గంజాయిని పట్టుకున్నారు. అసలు ఎవరికీ అనుమానం రానంతగా గంజాయిని జాగ్రత్తగా తరలిస్తున్నా కానీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పసిగట్టి పట్టుకొని పలువురి ప్రశంసలు అందుకున్నారు.

## సాగుభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలంటూ ధర్నా

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామం వద్ద ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ఆ గ్రామస్తులు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో గురువారం దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈస ందర్భంగా సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్‌లు మాట్లాడుతూ .. తాతల, తండ్రుల కాడ నుండి గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు

# ఉరి వేసుకొని యువ జంట ఆత్మహత్య

## అశ్వారావుపేటలో విషాదం-

*అశ్వారావుపేట రూరల్ ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఓ యువ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలం నెమలిపేట గ్రామానికి చెందిన రమ్య(21) అశ్వారావుపేట పట్టణంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేసేది. అదే షాప్‌లో పనిచేస్తున్న పట్టణంలోని మద్దిరావమ్మగుడి సెంటర్‌కు చెందిన యర్రం కృష్ణ(24)తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దీంతో వీరు ఇరువురు మూడేళ్ళ క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుండి స్థానికంగానే





జీవిస్తున్నారు. కొంత కాలం తరువాత రమ్య దుకాణంలో మానేసి ఇంటి వద్దే ఉంటుండగా కృష్ణ తాపీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. అంత వరకూ బాగానే ఉండగా గత కొంత కాలంగా ఇరువురి మధ్య మనస్పర్ధలు రావడంతో గొడవలు జరుగుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం. గురువారం భార్యభర్తలు ఇరువురు పట్టణంలో ఓ వైద్యశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి వెళ్ళి తలుపులు వేసుకున్నారు. ఎంతకీ తలుపులు తీయక పోవడంతో స్థానికులు తలుపులు పగలగొట్టి లోపల చూశారు. కాగా రమ్య మంచంపై విగత జీవిగా పడి ఉండగా కృష్ణ ఫ్యాన్‌కు వేలాడు తూ మృతిచెంది కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సిఐ కరుణాకర్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

*కారేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :*



విద్యుత్ షాక్‌కు గురై ఆవు మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఆపాయిగూడెం గ్రామానికి చెందిన రైతు ఎట్టి వెంకటేశ్వర్లు తన ఆవులను మేపేందుకు చేను వద్దకు వెళ్ళాడు. ఆ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్‌ఫార్మర్ కిందకు ఉండటంతో పాటు మేతమేస్తున్న ఆవు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయింది. అయితే మేతకు వెళ్ళిన ఆవులు ట్రాన్స్‌ఫార్మర్ కిందకు ఉండటంతో పాటు మేతమేస్తున్న ఆవు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయింది. అయితే మేతకు వెళ్ళిన ఆవులు ట్రాన్స్‌ఫార్మరం కిందికి ఉండటంతో ఒక ఆవుకు ప్రమాదవు శాత్తు విద్యుత్ వైర్లు తగిలి ఘాతంకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ. 50వేలు ఉంటుందని, తన కుటుంబంను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సమస్య పరిష్కరించకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం : సర్పంచ్



*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్05,ప్రబాతవార్త:*

నూతనంగ చేపట్టే ఓసీ పరిధిలోకి మా పంచాయతీని ప్రభావిత,నిర్వాసిత ప్రాంతంగ గుర్తించి న్యాయం చేయకపోతే రాబోవు ఎన్నికల్లో తాము పాల్గొనమనిఎన్నికలను బహిష్కరిస్తామని తిలక్‌నగర్ సర్పంచ్ ధనసరి స్రవంతి అధికారులకు హెచ్చరించారు.ఈ మేరకు గురువారం 21 ఫిట్ ఏరియాలో బాధతప్రాంత వాసులతో నిర్వహించిన సమావేవంలో పాల్గొని ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు.21 ఫిట్ పరిరక్షన కమిటీ అంటు కొందరు వ్యక్తులు సింగరేణిఅధికారులతో కుమ్మకై స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు.ఒక వైపు ఓసీ మూలన తమ ప్రాంత వాసులు నష్టపోతున్నరన్నా విషయంతెలిసికూడా అధికారులకు మద్దతు తెలుపుతూ,ప్రజలను మోసం చేస్తున్నరన్నారు.అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను కాదని వారికి వత్తాసు పలికే వారికే ప్రాధాన్యత ఇస్తు,వారికి మాత్రవమే సమాచారం ఇవ్వటం సింగరేణి అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనమన్నారు.అదికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తు మా పంచాయతీలోకి వచ్చి మార్క్ చేసుకోవటం ఏమిటంన్నారు.ఇప్పటికైన సింగరేణి అధికారుల తీరును మార్చుకోని మా ప్రాంతాన్ని సైతం ప్రభావిత ప్రాంతగాగుర్తించి పరిహారం అందించా లన్నారు.ఈ కార్యక్రమంలో బాధిత ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు..

## వాహనాల కోసం టెండర్ల ఆహ్వానం

*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్05 ప్రబాతవార్త:*

ఇల్లందు ఏరియా పరిధిలోని మూడేళ్ళ కాలపరిమితో నాన్ ఎసీ వాహనాల కోసం టెండర్లను ఆహ్వాహనిస్తున్న జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.గురువారం విలేకర్లతో మట్లాడుతూ,రెండు నాన్ ఏపీ జీపలు 12 గంటల సమయంతో 1000 కిలో మీటర్ల పరిదితో వాహనాలు పెట్టుకునేం దుకు ఓసీ ప్రభావిత నిర్వాసితుల ప్రాంతవాసులు,రెండో ప్రాధాన్యతం మాజీ సింగరేణి కార్మికుల పిల్లలు.మూడో ప్రాధాన్యాత ఓసి ప్రబాశిత ప్రాంత నిరుద్యోగ యువతంకు అవకాశం కలిపించనున్నట్లు తెలిపారు. అసక్తి కలిగిన వారు ఈ నెల ఈ నెల 28 తేది సాయంత్రం 4:30గంటల లోగా రూ.590లు చెల్లించి ధరకాస్తుజీఎం కార్యాయలయంలో పొందాలన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతులకు రుణాలు మంజూరు చేయండి

*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్5, ప్రబాతవార్త:*

అర్హులైన పేద రైతులందరికి ఏలాంటి నిబంధనలు పెట్టకుండా పంట రుణాలు మంజూరీ చేయాలని ప్రజాపంథ అధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఆపార్టీ నాయకుల రాలు చంద్ర అరుణ,నాయకుడు బుర్ర వెంకన్నలు మాట్లాడుతూ,పొంతన లేని నిబందనలతోరైతులను బ్యాంకుల చూట్టు తిప్పుకుంటున్నరన్నారు. సకాలంలో రూణాలు మంజూరీ కాకపోవటంతో రైతు పంట నష్టపోవాల్సి వస్తుందన్నారు.రైతులకురుణాలు అందిస్తున్నట్లు గొప్పలు చేప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు రుణాలు ఇవ్వటంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మమ్మ,కోటేష్,దారవత్ వెంకన్న,హరిలాల్,కమిలి,గౌరి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను వినియోగించుకోండి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 05, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంకు ఆద్వర్యంలో ప్రధాన సెంటర్లో ప్రజలకు, విద్యార్ధులకుకళాజాతా ద్వారా గురువారం బ్యాంకు సేవలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ సేవల వినియోగం, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించారు.డిసిసిబి బ్యాంకు ద్వారా గూగుల్‌పే, ఫోన్‌పే లావాదేవీలను నిర్వహించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్‌కౌన్సిలర్ మురళీమోహన్, బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన కంపెనీ స్థాయి క్రీడలు...



*ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్05, ప్రబాతవార్త:*



.గత రెండు రోజులుగా ఇల్లందు ఏరియా జేకే సీఆర్ క్లబ్ నందు నిర్వహిస్తున్న కంపెనిస్థాయి క్రీడాపోటీలు గురువారం ఘనంగా ముగిసాంయి. ముగింపు కార్యాక్రమంలో పాల్గొన్న జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చి,గెలుపొందిన క్రీడాకారులకు జీఎంశుభాకాంక్షలు తెలిపారు.ఇదిఇలా ఉండగ మిస్టర్ సింగరేణిగా ఎంపికైన అసిస్టెంట్ చైన్‌మెన్ రామకృష్ణను ఘనంగా సన్మానించారు. అనంతరం జీఎం మట్లాడుతూ,ఈ క్రీడల్లో పాల్గొనేందకు అరు రిజీయన్స్ నుంచి వచ్చిన క్రీడాకారలు వరి ప్రతిభను కబర్చి వారి ప్రాంతాలకు పేరుతేవటంతో పాటు అత్యుతమ ప్రతిభనబర్చి కోల్ ఇండియా లో జరిగే క్రీడల్లో సైతం ప్రతిభను కనబర్చి సింగరేణికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదికారులు, ,క్రిడాకారాలు పాల్గొన్నారు.



## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి



*మణుగూరు క్రైమ్,అక్టోబర్ 05 ప్రభాతవార్త:*

ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్న ప్రేమజంట..కుటుంబ కలహాలు,క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం మూడు ప్రాణాలను బలితీసుకుంది. నిండు గర్బిణి కారం స్వప్న తమ నివాసంలో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకోగా..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఉప్పాక గ్రామానికి చెందిన కలేవారు సాయికుమార్(29) బుధవారం మణుగూరు శివారు ప్రాంతంలోని ఇసుక బంకర్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితి విషమించడంతో స్థానికులు 108లో హుటాహుటిన ఖమ్మం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయికుమార్ మృతి చెందాడు.

## పాముకాటుతో బాలుడు మృతి

*పినపాక, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన జబ్బా నాగార్జున కుమారుడు అన్వేష్ (8) నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురై గురువారం మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లిదండ్రులు నాగార్జున, కుమారి కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.

## శివాలయం హుండీ లెక్కింపు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 05, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో గురువారంకొత్తగూడెం డివిజినల్ ఇన్స్పెక్టర్ భేల్ సింగ్ ఆద్వర్యంలో హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్‌పివి రమణ మాట్లాడుతూ ఫిబ్రవరి 21 ను ండి అక్టోబరు 5 వరకు హుండీ ద్వారా 1,02,935 రూపాయలఆదాయం సమకూరిందని తెలియజేశారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రామారావు, వెంకట్రావు, అబ్బాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు సంఘీభావం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల శాంతియుత సమ్మెకు గురువారం భద్రాచలం డివిల్పిఓ మండల సర్పంచుల సంఘం మండల పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. పాల్వంచలోని కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నా చౌక్ దగ్గర వారు చేస్తున్న శాంతియుత సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతిదీ ఆన్లైన్ కావడంతో కంప్యూటర్ ఆపరేటర్ల అవసరం ఉందని అన్నారు. తమ పంచాయతీలు జాతీయస్థాయిలో అవార్డులు వచ్చేందుకు కకంప్యూటర్ ఆపరేటర్ల కృషి ఎంతగానో ఉందని, వారికి ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. వారు చేస్తున్న శాంతియుత సమ్మెకు తమ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు రాక తాము ఇబ్బంది పడుతున్నామని, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించారు. అనంతరం సర్పంచులు, కార్యదర్శులు ఆపరేటర్లకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. 6వ రోజు సమ్మెలో భాగంగా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ మాట్లాడారు రంగోలి ముగ్గులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిల్పిఓ పవన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు సిరిపురం స్వప్న, సర్పంచులు భూక్య శ్రావణి, దివ్యశ్రీ, కొయ్యల పుల్లారావు, సారపాక పంచాయతీ ఈవో మహేష్, బూర్గంపహాడ్ పంచాయతీ ఈఓ సమ్మయ్య, నాగినేని ప్రోలు పంచాయతీ కార్యదర్శి బాలయ్య, తాళగొమ్మూరు పంచాయతీ కార్యదర్శి మురళి, కార్యదర్శులు ఉపేందర్, సురేష్, వెంకటేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.



## గుర్ఖా కుటుంబానికి ఆర్థిక చేయూత

### -రూ.75వేల ఆర్థిక సాయం

చర్ల ప్రభాతవార్త:



ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గుర్ఖా బెహరా రాజేందర్ కుటుంబానికి చర్ల పట్టణ ప్రముఖులు ఆర్థిక సాయం చేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం రైసుపేటలోని ఆయన గృహానికి కుటుంబ సభ్యులకకు రూ.75వేలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ, చీమకుర్తి భద్రం, బండి వేణు మాట్లాడుతూ.. నేపాల్‌కి చెందిన బెహరా కుటుంబ సభ్యులతో చర్లకు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని గుర్ఖా వృత్తిని చేపట్టి రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తూ చర్లలో అందరికీ సుపరిచితులుగా మారారు అన్నారు. కుటుంబ కలహాల నేపథనంయలో మద్యం మత్తులో గొంతుకోసుకొని చనిపోవడం బాధకరం అన్నారు. కడుబీద కుటుంబానికి చెందిన బెహరా కుటుంబానికి దాతలు మరింత ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించి ఆయన కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కొత్తపల్లి ఆంజనేయులు, ఇర్రంకి బాబ్జి, ఎర్రమిల్లి కిరణ్, శివరాజు, కిషోర్, చీమకుర్తి సాయి చరణ్, అడ్డగర్ల తాతాజీ, కూసం తేజ, దొడ్డి తాతారావు, ఆలం ఈశ్వర్, బోళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా అవినీతి రహితంగా జరిగింది

### -దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన దళిత బందు పథకం ద్వారా రూ.10లక్షలు మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక నిష్పఇపాతంగా అవినీతి రహితంగా జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోత్కూరు శ్రీకాంత్‌లు అన్నారు. గురువారం లక్ష్మీనగరం గ్రామంలోని పార్టీ కార్యాలయంలోని ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ .. దళితబంధు పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరిగిందని, గురువార ఒక పత్రికల్లో అధికార పార్టీలో అవినీతి తంతు అనే వచ్చిన శీర్షికలో నిజం లేదని వారు అన్నారు. ఎటువంటి ఆర్థిక దోపిడి లేకుండా నిశ్చక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, కణితి లక్ష్మణ్, జుంజురి జైసింహా, సోడె తిరుపతిరావు, తునికి కామేష్, తెల్లం రామకృష్ణ, జెట్టి రామకృష్ణ, జిలకర గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థికి ఘనసన్మానం నిర్వహించిన విజయ్ గాంధీ

### -కానిస్టేబుల్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన పోలవరం వాసి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం పోలవరం గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబమైన మెండి రాంబాబు, తిరుపతమ్మ దంపతుల కుమార్తె మెండి శ్వేత బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఎక్సైజ్ శాఖలో ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆ పేదింటి బిడ్డకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ ఘన సన్మానం నిర్వహించి, అదేవిధంగా నియోజకవర్గం వ్యాప్తంగా ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్క అభ్యర్థికి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

## పోరాడి విజయం సాధించిన అంగన్‌వాడీ సిబ్బంది

### -విధుల్లో చేరుతున్నట్లు ఐసీడీఎస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు తమ న్యాయమైన సమస్యల కోసం పోరాడి విజయం సాధించారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.పద్మ అన్నారు. గురువారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు ములకపాడు గ్రామంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద విధుల్లో జాయిన్ అవుతున్నట్లు కార్యాలయ సిబ్బందికి గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జీ.పద్మ మాట్లాడుతూ .. గత 24 రోజులుగా సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన చర్చలు సఫలం అవ్వడంతో విధుల్లో జాయిన్ అవుతున్నారని, రెండు యూనియన్‌ల పోరాట ఫలితంతో రిటైర్డ్ బెనిఫిట్స్ కింద రూ.2లక్షలు, సమ్మె కాలంలో వేతన చెల్లింపు, మినీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం మార్చుటకు అంగీకరించిందని, మే నెల మొత్తం సెలవులు ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ సమ్మెను విజయం చేయడానికి సహకరించిన వివిధ సంఘాలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు కృష్ణవేణి, కమలాదేవి, రత్న, నర్సింహా, గజలక్ష్మి, వీరభద్రమ్మ, వెంకటరమణ, లలిత, విజయ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్ అండ్ యాంటీ ర్యాగింగ్ అవగాహన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, షీ,టీమ్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జి.చీన్యా అధ్యక్షతన డ్రగ్స్ అండ్ యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే మత్తు పదార్థాలకు, గంజాయి, చెడు వ్యాసనాలకు బానిస కాకుండా ఉండాలని, పలు అంశాలపై అవగాహన కల్పించారు. షీ టీమ్స్ ఇన్చార్జ్ పి.సతీష్ కుమార్ సిఐ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మంచిగా ఆలోచిస్తే మంచి జరుగుతుందని, చెడుగా ఆలోచిస్తే చెడు బుద్ధులు అలవర్చుకుంటారని, మత్తు పదార్థాలైన గంజాయి, కొకైన్, సిగరెట్లు, గుట్కాలకు బానిసవ్వకుండా దేశ భవిష్యత్తుకు మీ జీవితం ఉపయోగపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. షీ టీమ్ ఎస్ఐ, పి.రమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా సరే తన తల్లిదండ్రులకు, గురువులకు తెలుపుకోవాలని, టినేజ్ వ్యవస్థలో మీరు చెడు మార్గాలకు లోనవ్వకుండా ఉండాలని, ఉపాధ్యాయులు చెపుతున్న పాఠాలను క్షుణ్ణంగా చదువుకోవాలని, చెడు వ్యసనాలకు లోను కాకుండా, సెల్ఫ్ రెస్పక్ట్‌తో జీవించాలంటే, మంచిగా, చదువుకున్నట్లయితే ఉద్యోగం వచ్చి జీవితంలో స్థిరపడతారని జీవితమంటే ఒక ఉద్యోగం కాదని, ఎవరికి నచ్చిన పనిని వాళ్ళ ఎంచుకొని ఆ పనిలో సక్సెస్ సాధించాలని విద్యార్థులకు పిలిపించారు. బూర్గంపహాడ్ ఎస్ఐ జి.యేసబ్ మాట్లాడుతూ.. చదువుకి పేదరికం అడ్డు కాదని తెలిపారు. ఏజీఎంఓ సిహెచ్.నాగేశ్వరావు మాట్లాడుతూ.. విద్యార్థి ఉన్నత స్థితికి ఎదగాలంటే కళాశాలకు ఉపాధ్యాయులు చెపుతున్న, మాటలు, చదువు, క్రమశిక్షణగా వారు చెప్పినట్లు చదివినట్లయితే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, పీఓ జి.శ్రీనివాస్, అధ్యాపకులు ఎన్.ఎస్ కుమార్, ముకుందాం, మూర్తి, సాహితీ, నరేష్, శివ రేష్మ, లక్ష్మీ దీపిక, శ్రీలక్ష్మి, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువకులకు క్రీడాసామాగ్రి పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం కాశీనగరం గ్రామపంచాయతీ వద్ద యువకులు క్రీడాసామాగ్రిని జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా గురువారం అందించారు. యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో పాటు విద్యలో రాణించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రికెట్ కిట్స్, వాలీబాల్ కిట్స్, 70 టీ షర్టులు, క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమమా? ప్రైవేటు కార్యక్రమమా?

## బిఆర్ఎస్‌నాయకుల బరితెగింపు

*బోనకల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త*

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ అమలును పర్యవేక్షించవలసిన బాధ్యత మండల అధికారుల మీదనే ఉందని, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. గురువారం పత్రికా సమావేశంలో మాట్లాడారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమవ ఎమా, ప్రయివేటు కార్యక్రమమా ప్రజలకు చెప్పాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ జోక్యగం తగదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించకుండా ప్రయివేటు వ్యక్తులు పోటీలు పడి చీరలు పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో గ్రామస్థాయి టిఆర్ఎస్ నాయకులు చీరలు ఎలా పంపిణీ చేస్తారని, వారేమన్నా చట్టబద్ధంగా రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన వారా అని ప్రశ్నించారు. కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిన అధికారులు మౌనంగా ఉండడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు.



**సోషల్ మీడియా పోకిరిల భరతం పట్టాలి**

కొంతమంది పోకరిలు ఉదయం మొదలుకొని అర్ధరాత్రి వరకు సోషల్ మీడియా గ్రూపుల్లో విచ్చలవిడిగా ఎడిటింగ్ పోస్టింగ్‌లను అప్‌లోడ్ చేస్తూ అసభ్యకరమైనటువంటి పదజాలాలతో పనిపాట లేకుండా భాబద్వేగాలు రెచ్చగొట్టే ప్రచారాలు, తప్పుడు ఎడిటింగ్ ప్రచారాలు చేస్తూ సామాన్య ఓటర్లను తప్పుదోవ పట్టిస్తారని మండిపడ్డారు. సామాన్యుడి స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలంటే సోషల్ మీడియా వేదికలతో గందరగోళాన్ని సృష్టించే పోకిరిల భరతం పట్టాలని వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

**ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోండి**

ప్రభుత్వ చీరల పంపినీ కార్యక్రమాల్లో ప్రయివేటు వ్యక్తులు (ప్రొటోకాల్ పరిధిలో లేని వారు) చీరలు ఎలా పంపిణీ చేస్తారన్నారు? చీరలు పంపిణీ కార్యక్రమాలకు సంబంధించి పొటోలు సేకరిస్తున్నామని, ప్రయివేటు ఖద్దరు వ్యక్తుల అత్యుత్సాహం వల్ల రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ముఖ్యంగా మహిళలు ఇబ్బందలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో కూడా వీరు వేదికల మీద తమంతట తామే బహాటంగా కూర్చుంటున్నారని, ఇది మంచి పద్దతి కాదన్నారు. ఇకనైనా ప్రభుత్వ కార్యక్రమంలో సంబంధం లేని ప్రయివేటు రాజకీయ వ్యక్తులు ప్రమేయాన్ని అడ్డుకోవాలని వినని వారిపై తగు చర్యలకు సిపారుసు చేయాలనే మండల అధికారులను ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ మండల నాయకులు యంగల పెద్ద రమేష్, యంగల రాములు, యంగల పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.




## తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పండుగ బతుకమ్మ



*బోనకల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త*

ఆచారాలు, సాంప్రదాయాలు, పద్దతులు తెలిపే బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర వారసత్వ పండుగగా భావిస్తామని, ఔషధ గుణాలు ఉన్న పూలను పేర్చి ఆడుకోవడానికి ప్రభుత్వం పంపిణీ చేసిన చీరలను మహిళలు ధరించి ఐకమత్యంతో ఉండి ఆట, పాటలతో సమిష్టిగా పండుగ జరుపుకోవాలని సర్పంచ్ యంగల దయామణి అన్నారు. మండలంలోని కలకోటలలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ చీరలను ఉప సర్పంచ్ చావా హరిత బద్దుల లక్ష్మిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ సుంకర రామారావు, గ్రామ సమైఖ్య సభ్యులు బరుగుల వెంకమ్మ, గ్రామ దీపికలు పాపమ్మ, నందిని, ఆరోగ్య సిబ్బంది విజయరత్నం పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరం విజయవంతం

*బోనకల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త*



రామాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సర్పంచ్ తొండపు వేణు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం పశు వైద్యాధికారి ఇ.ప్రవీణ్, గోపాల్ మిత్రలు, సూపర్‌వైజర్లు పాల్గొని 32 ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు ఉచితంగా నిర్వహించారు. గేదె దూడలకు నట్టల నివారణా మందలు తాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎడ్లపల్లి నర్సయ్య, చిగురుపాటి నాగేశ్వరరావు, గార్లపాటి కోటేశ్వరరావు, తిరుమలి, సారిక లింగస్వామి, పశువైద్య సిబ్బంది వెటర్నరి అసిస్టెంట్ చిన్నయ్య, గ్రామ గోపాలమిత్ర నాగుల్ మీరా, వాసు, ప్రవీణ్, పశుమిత్ర త్రివేణి పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



*బోనకల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త*

ఆళ్లపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ మర్రి తిరుపతిరావు గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో డీలర్ షేక్ సత్తార్‌మియా, పంచాయతీ కార్యదర్శి పరశురాం బతుకమ్మ చీరల పాల్గొన్నారు.

## అమర ఆర్టీసి కార్మికులకు ఘననివాళులు



*మధిర,అక్టోబర్5ప్రభాతవార్త*

ఆర్టీసి సంస్థను కాపాడుకోవడంతో పాటు కార్మికులహక్కుల సాధనకై చేసిన పోరాటంలో అమరులైన కార్మికులకు గురువారం మధిర డిపో పరిధిలోని కార్మికులు, నాయకులు ఘనంగా నివాలులర్పించారు. 2019 అక్టోబర్5న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసి కార్మిక సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన సమ్మె, నిరసనల్లో పలువురు తమ ప్రాణాలను త్యాగం చేయడం జరిగిందని, వీరి త్యాగాల ఫలితంగా సంస్థ ప్రభుత్వరంగంలోకి రావడం కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారడం జరిగిందన్నారు. అక్టోబర్5 వ తేదీని ఆర్టీసి రక్షణ–కార్మికుల త్యాగాల దినంగా జరపాలని, అమరులైన కార్మికులను స్మరించుకోవాలని ఇయు, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు తిమ్మినేనిరామారావు, జె. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎం.రామచంద్రరావు, ఎం.వెంకటశ్వర్లు, కాలేష, వెంకన్న, జె. పద్మావతి, గోపాలకృష్ణ, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం

## -రెండోవిడత బిసిబంధు,స్పోర్ట్‌కిట్స్ పంపిణీ

*మధిర,అక్టోబర5ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్నభోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని ప్రారంభించేందుకు గాను పైలట్‌ప్రాజెక్టు కింద మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రారంభించనున్నారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ హైదరాబాద్‌లో తొలుత ప్రారంభించనున్న ఈకార్యక్రమం పూర్తిస్థాయిలో ఈనెల 24నుండి అమలుకానున్నది. విద్యార్థులు ఉదయం తరగతులు ప్రారంభానికి అరగంటముందు రోజువారీ నిర్ధేశించిన మెనూ ప్రకారం ఈఅల్పాహారం ఇవ్వడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం యధావిధిగా కొనసాగుతుందని ఎంఇవో వై.ప్రభాకర్ తెలిపారు.

## నేడు బిసిబంధు చెక్కుల పంపిణీ :

ప్రభుత్వం ద్వారా ఎంపిక చేయబడిన బిసి లబ్దిదారులకు రెండోవిడత ఆర్థిక సహాయపు చెక్కుల పంపిణీ, స్పోర్ట్స్‌కిట్‌ల పంపిణీ చేపట్టనున్నట్లు ఎంపిడివో సిలార్‌సాహెబ్ తెలిపారు. కార్యక్రమాన్ని శుక్రవారం ఉ.10గం.లకు పట్టణంలోని వ్యవసాయమార్కెట్‌యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మధిర శాసనసభ్యులు సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క, జడ్పీచైర్మన్‌లింగాలకమల్‌రాజ్‌లు హాజరుకానున్నారని తెలిపారు.

## అన్నివర్గాలప్రజలకు అండ కాంగ్రెస్‌పార్టీ




*మధిర,అక్టోబర్5ప్రభాతవార్త*

దేశంలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి అభివృద్దికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ అని సిఎల్పి నేత మధిర ఎమ్మెల్యే మల్లుభట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిరలోని క్యాంపుకార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగుంటరమేష్, షేక్‌బాజీ, షేక్‌షన్నుల ఆధ్వర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్‌పార్టీలో భట్టివిక్రమార్క సమక్ష్యంలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ప్రజామద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రానున్నదన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు 6గ్యారెంటీ పథకాలను ప్రకటించడంతో పాటు రాష్ట్రంలోని అన్నివర్గాలప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టితో మ్యానిఫెస్టోను రూపకల్పన చేయడం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్‌పార్టీ గెలుపుతోనే మనజీవితాల్లో వెలుగులు సాధ్యమౌతాయని, ప్రతిఒక్కరు పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని, తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు.

## అక్క పంచాయతీ కార్యదర్శి, చెల్లెలు పోలీస్

*కొణిజర్ల,అక్టోబర్05,ప్రభాతవార్త:*

ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్ళు ఉద్యోగాలు సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామానికి చెందిన కాంపెల్లి చుక్కయ్య ఇద్దరు కుమార్తెలు అయిన కాంపెల్లి ధనమ్మ గతంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించగా, కాంపెల్లి మౌనికకు బుధవారం వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ నియామక తుది పరీక్ష ఫలితాల్లో సివిల్ విభాగంలో మహిళా పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించింది. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మౌనికకు వార్త విలేకరి పలకరించగా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ మేము నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగినామని సమాధానం ఇసూనత మేము నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగినామని మా నాన్న తాపి మేస్త్రి, అమ్మ కూలి పనికి వెళ్లి మమ్ముల్ని ఉన్నతంగా చదివించి ఆడపిల్లలు అయిన మాత్రం ఉద్యోగం సాధించాలని మమ్ముల్ని ప్రోత్సహించిన మా తల్లిదండ్రులకు కలను నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని, ఆడపిల్లలు అని నేటికి కూడా ఈ సమాజం తక్కువగా చూసి కొద్దిగా చదివించి ఆ తర్వాత పెళ్లి పేరుతో బయటకు పంపి బాధనయతలు తీర్చుకోవాలని తల్లిదండ్రులు అనుకోవడం సహజంగా చూస్తూనే ఉంటాం. కాని అదే తల్లిదండ్రులు మాత్రం కొంచెం ఉన్నతమైన ఆలోచన చేసి ఆడపిల్లలు పురుషులుతో సమానమే అని చదివిస్తే మంచి మంచి ఉద్యోగాలు సాధిస్తారని, ప్రతిఒక్క ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచించి తమ కూతుళ్ళను ఉన్నతంగా చదివించి వారి ఉన్నతమైన బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపి ప్రతిఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందుకోవాలని తెలిపారు.





**అభినందనలు వెల్లువ:** ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్ళను పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, ఉద్యోగస్థులు, అభిమానులు, తోటి స్నేహితులు అభినందనలు తెలిపి తమ సంతోషాన్ని తెలిపి ఇంకా చదువు కొనసాగించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు.




# గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే మెచ్చా

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

- ఘన స్వాగతం పలికిన మహిళలు



**ములకలపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త) :** గిరిజన గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.గురువారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యాటించి పలు అభివృద్ధి పనులను శంఖుస్థాపన, ప్రారంబోత్స వాలు చేశారు.తోలుత గ్రామస్తులు పూలమాల వేసి డప్పువాయిద్యాలతో నృత్యాలు చేస్తు మహిళలు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాచన్నగూడెం గ్రామంలో 5లక్షల సీసీ రోడ్డు ప్రారంభించారు. జిన్నెలగూడెం-రాచన్నపేట 1కోటి25లక్షలతో బీటిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.ముత్యాలంపాడు గ్రామపంచాయితీలో సీసీ రోడ్డు ప్రారంభించి, హైలెవల్ బ్రిడ్జి 5కోట్ల 25లక్షల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.జగన్నాధపురం గ్రామ పంచాయితీ పరిధిలోని రేగులకుంట గ్రామానికి 1కోటి 68లక్షలతో బీటిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. చౌటిగూడెం-రింగిరెడ్డిపల్లికి 1కోటి60లక్షలతో బీటిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.అలాగే రింగిరెడ్డిపల్లిలోని 4కోట్ల50లక్షలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మంగపేట-రామాంజనేయపురంకు 2కోట్లతో బీటిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం పూసుగూడెంలో 20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు.కొమ్ముగూడెం-అల్లిగుంపు గ్రామాలకు 1కోటి12లక్షలతో బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.కుమ్మరిపాడులో 4కోట్ల63లక్షలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.అనంతరం ములకలపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్,బతుకమ్మ చీరలు,గ్రామపంచాతీలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు ఆట వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుల్లారావు,ఎంపీడిఓ శ్రీనివాసరావు,ఎంపీఓ లక్ష్మయ్య.ఏవో కరుణ్మయి,ఆర్ఐ లు ఎన్ వెంకటేశ్వర్లు,తారాచంద్,దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వర్లు,జడ్పీటీసీ సున్నం నాగమణి,సర్పంచులు కుంజా నాగమణి,కొర్స గణపతి,గడ్డం భవాని,కారం సుధీర్‌కుమార్,బైట రాజేష్,వాడె నాగరాజు,భుక్యా విజయ, కీసరి శ్రీనివాసరావు,నవలం సుజాత,సున్నం సుధకర్,సున్నం సుశీల ఎంపీటీసీలు మడకం విజయ, సున్నం సునీత,నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపుడి అప్పారావు, పామర్తి వెంకటేశ్వర్లు, పాలకుర్తి ప్రసాద్,కోమళ్ల దుర్గాప్రసాద్,నందమూరి సురేష్, అమర్నాద్, రమణ,చందర్‌రావు,బిక్కుమళ్ల సుధాకర్, పుష్పాల సాయి,కుంజా రాంబాబు,తాటి రాజారావు,తాటి ప్రవీన్, కోండ్రు సుందర్‌రావు,తుర్రం శ్రీనివాస్,కుంజా సూర్యనారాయణ,బైట పొట్టి,డీఈలు,ఏఈలు పంచాయితీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12న అఖిలపక్షం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ముట్టడి

**కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త):**



ఈ నెలలో 12వ తేదీన అఖిలపక్షం ఆధ్వర్యంలో భద్రాచలం రోడ్ కొత్తగూడెం రైల్వే స్టేషన్ ముట్టడి నిర్వహించనున్నట్లు అఖిలపక్షం నాయకులు తెలిపారు. కరోనాకంటే ముందుగా భద్రాచలం రోడ్డుకు 7 రైళ్లు వచ్చేవని, ప్రస్తుతం కేవలం ఉదయం ఒక ట్రైన్, రాత్రి ఒక ట్రైన్, మిగతా ట్రైన్లను కూడా రద్దు చేసి కేవలం ఈ రైల్వే స్టేషన్‌ని బొగ్గు రవాణా కోసం మాత్రమే నడిపిస్తూ రెవెన్యూ కోసం మాత్రమే చూస్తుంది తప్ప ప్రజల సౌకర్యాన్ని రైల్వే మర్చిపోయిందని అన్నారు. గత వందేళ్ళ నుంచి సౌత్ సెంట్రల్ రైల్వేలో అత్యధిక రివ్యూ సంపాదించి పెట్టిన ఏకైక రైల్వే స్టేషన్ మన కొత్తగూడెం రైల్వే స్టేషన్ మాత్రమే ఈ భద్రాచలం రోడ్డు నుంచి అత్యధికంగా బొగ్గు రవాణా అవడానికి కేంద్ర రైల్వే శాఖకు ధన సంపాదన చేసి పెట్టిందని, ఈ రైల్వే స్టేషన్ ఇటువంటి రైల్వే స్టేషన్‌ని కేంద్ర ప్రభుత్వం చిన్న చూడటం సరికాదని అన్నారు. అఖిలపక్షం నాయకులు కొదమసింహం పాండు రంగాచార్యులు, అన్నవరపు సత్యనారాయణ, జమలయ్య, వై.శ్రీని వాస్‌రెడ్డి, బాలరాజు, బానోత్ ధర్మ, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మిరప పంటలను పరిశీలించిన కేవీకే కో ఆర్డినేటర్ నారాయణమ్మ

**చంద్రుగొండ, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త):**



చంద్రుగొండ మండల పరిధిలోని గానుగపాడు రెవెన్యూ గ్రామంలో సాగుచేసినటువంటి మిరప పంటలను జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ నారాయణమ్మ తన శాస్త్రవేత్తల బృందంతో సందర్శించారు. మండల వ్యాప్తంగా మిర్చిపంటలో బొబ్బతెగులు ఉధృతిని గమనించడం జరిగిందని అన్నారు. ఈ బొబ్బతెగులు కారణమైన తెల్లదోమను రైతులందరూ సామూహికంగా నివారించుకోవాలని సూచించారు. ఈ తెల్లదోమ నివారణకు రైతులు తెలుపు, నీలం, పసుపు అట్టలను ఎకరానికి 50 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని, అలాగే వేపనూనె స్ప్రే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శివ, నవీన్‌కుమార్, వ్యవసాయాధికారి వినయ్, వినయ్, ఏఈవో శ్రీనివాసరావు, విజయ్, సాయిభాను, రైతులు వెంకటేశ్వర్లు, వై.వెంకటేశ్వర్లు, రామారావు, ఇంజం అప్పారావు, సతీష్, గోరంటి శ్రీనివాసరావు, నున్నా కృష్ణయ్య, మండెపూడి వీరభద్రం, శ్రీను, జాను, బోడా రమేష్, ఇస్లావత్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

**జూలూరుపాడు, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త):** గురువారం ఉదయం 6 గంటల సమయంలో జూలూరుపాడు పోలీసులు లోకల్ పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా అదే సమయంలో పాపకొల్లు వైపు నుంచి జూలూరుపాడు వైపునకు మూడు ద్విచక్రవాహనాలు వస్తూ ఉన్నాయి. మోటార్ సైకిల్‌పై వస్తున్న వారు పోలీసు, లోకల్ పెట్రోలింగ్ చేస్తున్న విషయాన్ని గమనించి తమ వాహనాలను వెనక్కి తిప్పుకొని పారిపోతుండగా వెంబడించి పాపకొల్లు క్రాస్‌రోడ్ వదనద పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద మూడు బైక్‌లపై సుమారు 50 కేజీల బరువు కలిగిన ఆరు సూపర్ సంచులలో సుమారు మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసుకునే అమ్ముట కోసం కొత్తగూడెం తీసుకెళ్తున్న పాపకొల్లు గ్రామానికి చెందిన నర్సింహారావు, రామారావు, రఘులపై జూలూరుపాడు ఎస్సై పురుషోత్తం కేసు నమోదు చేశారు.

## దసరా పండుగకు వారం రోజుల ముందుగానే కార్మికులకు రివార్డు

**కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త):**



దసరా పండుగకు వారం రోజుల ముందుగానే కార్మికులకు రివార్డును ఈ నెల 16వ తేదీన అందించడానికి కృషి చేసిన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ధన్యవాదాలు తెలిపారు. దసరా పండుగను తొమ్మిది రోజులు పాటు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధల నడుమ కుటుంబ సభ్యులతో అందరూ కలిసి పెద్ద ఎత్తున జరుపుకుంటారని, సింగరేణి సంస్థలో కార్మికుల సమిష్టి కృషి ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన అద్భుతమైన లాభాలు సాధించడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక వర్గానికి రూ.711.18 కోట్లు లాభాలు 32 శాతం వాటాగా ప్రకటించి కార్మిక పక్షపాతిగా నిలిచారు. దసరా పండుగ ఈ నెల 24న జరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి అందించే దసరా రివార్డును పండుగ కంటే వారం రోజుల ముందుగానే ఇప్పేలా కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన రూ.10.5లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ నూపా సుమిత్రలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామంలో నిర్మించే ఈ సీసీ రోడ్డు పనులు పూర్తి అయితే గ్రామస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలోని గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించారని వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, జానిపాషా, నూపా సీతయ్య, ముర్రం రాజు, వడివి వెంకటేష్, సోందె వెంకటేష్, సోందె ధర్మయ్య, లక్ష్మి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## చేపపిల్లల పంపిణీ

**దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :**



దుమ్ముగూడెం మండలంలోని 120 చెరువులకు గాను 60 చెరువులకు గురువారం చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ప్రారంభించారు. దుమ్ముగూడెం మండలంలో 120 చెరువులకు గాను రూ.16,31,400ల చేపపిల్లలను వివిధ చెరువుల్లో వేయనున్నారు. దుమ్ముగూడెం మండల పరిషత్ ఆవరణలో ఈ చేపపిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. దుమ్ముగూడెంలో ఉన్న వివిధ చేప పిల్లల్లో మూడు రకాల చేపపిల్లలు, బొచ్చె, శీలావతి, బంగారుతీగలను వివిధ గ్రామాలలో ఉన్న చెరువులలో వదలనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, మత్స్యసంఘం ఉపాధ్యక్షుడు ఎంబటి అరుణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, జిలకర్ర గంగరాజు, కెల్లా శేఖర్, కొత్తూరు సీతారామారావు, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి : కొత్వాల

**పాల్వంచ, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త):** జగన్మాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం బొల్లోరిగూడెం రామాలయం వద్ద నిర్మించనున్న ఉతసవ మంటప నిర్మాణ కర్ర భూమిపూజలో ఆయన పాల్గొన్నారు. అమ్మ దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు సత్యం, సురేష్, సాగర్, శ్రీకాంత్, శ్రీనాథ్, యశ్వంత్, సాయి, శంకర్‌రావు, చందూ నాయక్, బేతంశెట్టి వెంకట్, డెకొరేషన్ సాయి, గోడబొక్కల సత్తి, సుమంత్, కేశబోయిన కోటేశ్వరరావు, ఇటుకల రెడ్డిలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధికారంలోకి రాకుంటే సంక్షేమ పథకాలన్నీ బంద్

**- గృహలక్ష్మీ ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): బీఆర్ఎస్ ప్రభుత్వం మరలా అధికారంలోకి తీసుకురాకుంటే సంక్షేమ పథకాలన్నీ బంద్ కావడం తథ్యం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం నాడు కొత్తగూడెం మున్సిపాలిటీలోని సుమారు 300 మందికి గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన ఇండ్లకు, ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే వనమా పంపిణీ చేశారు. ప్రతీ గడప గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలున్నాయని, అద్భుతమైన పథకాలు దేశంలోనే నంబర్‌వన్‌లు ఉన్నాయని, ఇవన్నీ అమలు కావాలంటే మరలా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గతంలో కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించామని, ఇటీవల సుమారు 1300 మందికి ఇండ్ల స్థలాలను పంపిణీ చేశామన్నారు. వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, ఎంపి రజాక్, బీమా శ్రీధర్, కంభంపాటి దుర్గాప్రసాద్, సుందర్‌రాజ్, యూసుఫ్, మసూద్, అన్వర్‌పాషా, పూర్ణ, దూడల కిరణ్, మాదా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## హేమచంద్రాపురంలో జనసేన ప్రచారం



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): కొత్తగూడెంలో జనసేన ఎమ్మెల్యే ఎలక్షన్స్‌లో పోటీ చేస్తున్నందున జనం కోసం జనసేన కార్యక్రమాన్ని మండలంలోని హేమ చంద్రాపురం గ్రామంలో నిర్వహించారు. ప్రజలను కలిసి వారి సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి వేముల కార్తీక్, టౌన్ ప్రెసిడెంట్ సాధిక్‌పాషా, సాయి అనీత్, షేక్ బాషా, వల్లపు వెంకటేష్, మాలోత్ భాస్కర్‌లు పాల్గొన్నారు.

## 16న కార్మికుల ఖాతాల్లో లాభాల బోనస్ జమ



కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): కార్మిక శ్రమఫలం 32 శాతం రాష్ట్ర ప్రభుత్వ రివార్డు నగదు ఈ నెల 16వ తేదీన కార్మిక అకౌంట్‌లో జమ కానుందని, దసరా పండుగ కంటే వారం రోజులు ముందుగానే ప్రభుత్వ కార్మిక రివార్డు అందించడానికి కృషి చేసిన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ, దసరా పండుగను తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రాంత ప్రజలు కుటుంబ సభ్యులతో అందరూ కలిసి పెద్ద ఎత్తున జరుపుకుంటారని, రాష్ట్ర కొంగు బంగారం సింగరేణి సంస్థ అని అన్నారు. కార్మికులు సమిష్టి కృషి ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన అద్భుతమైన లాభాలు రూ.2222 కోట్లు సాధించడం జరిగిందని, కార్మికుల వాటా కింద రూ.711.18 కోట్లు చెల్లిస్తుందన్నారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.53 లక్షలు అందనుందని అన్నారు.

## జేవీఆర్‌వోసీలో ప్రైవేట్ లోడర్ వెంటనే నిలిపివేయాలి

కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): సత్తుపల్లి జేవీఆర్‌వోసీలో ఉత్పత్తి అయ్యే బొగ్గు కంపెనీ మిషనరీతోనే క్రషర్ పోయించాలని ప్రైవేట్ లోడర్, టిప్పర్లతో బొగ్గు క్రషర్‌లో పోయించే విధానాన్ని వెంటనే నిలుపుదల చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియా జీఎం శాలెంరాజును కోరారు. దీంతో ప్రైవేట్ లోడర్ ఆపించారు. జీఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై చర్యలేవి.?

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): కొత్తగూడెం పట్టణం నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ రైతు బజార్ 960 గజాల స్థలాన్ని జీవోనంబర్ 76ను అడ్డుపెట్టుకొని అక్రమంగా కాజేసేందుకు యత్నించిన వారిపై ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. గురువారం రైతుబజార్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని 25వ వార్డు కౌన్సిలర్, ఆమె భర్త అదే విధంగా 11వ వార్డు మాజీ కౌన్సిలర్ అతని భార్య రైతు బజార్ స్థలాన్ని, 33వ వారునడ కౌన్సిలర్ భర్త గాజులరాజం బస్తీలో ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు స్కెచ్ వేశారని ఆరోపించారు. తప్పుడు పత్రాలు సృష్టించి ఇంటి పట్టా కోసం ధరఖాస్తు చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదంతా జరుగుతున్నా ఆర్డీవో, తహసీల్దార్, కలెక్టర్ వరకు అందరికీ ఫిర్యాదు చేసినా నేటికీ చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, కోమలి, వినయ్, సోను, నాని తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులకు సంబంధించిన ప్రజలకు దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. రాష్ట్రంలో అతి పెద్ద పండుగ దసరా అని, ఆడపడుచులు అందరూ రాబోయే బతుకమ్మ పండగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## ప్రైవేట్ లోడర్స్, టిప్పర్లను అనుమతి ఇవ్వకూడదు

**- మెమోరాండం ఇచ్చిన బీఎంఎస్ నాయకులు**

కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీ గనిలో కొత్తగా



ప్రవేశపెట్టిన ప్రైవేట్ లోడర్, టిప్పర్లను వ్యతిరేకిసూనత అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులందరూ మస్టర్‌పడి విధులను బహిష్కరిస్తూ ధర్నా చేశారు. యాజమాన్యం ప్రైవేట్ లోడర్స్ టిప్పర్లను అనుమతి ఇవ్వకూడదని కోరుతూ పలుమార్లు అన్ని యూనియన్లు కలిసి మెమోరాండం ఇచ్చారు. యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ప్రైవేట్ లోడర్ సంబంధించిన టిప్పర్లను జేవీఆర్‌వోసీలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పరిణామం ఇకనైనా ఆగకపోతే కార్మికుల వనయతిరేకత, తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు నిరవదికంగా ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, నాగప్రసాద్, ఉప్పు శ్యాంసుందర్, వినయ్‌కుమార్, మల్లారెడ్డి, రవి, శ్రీకాంత్, ఎంవీ చారీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహణపై స్టే ఇవ్వాలి

**- హైకోర్టు ఫుల్‌బెంచ్‌ను ఆశ్రయించిన యాజమాన్యం**



కొత్తగూడెం, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయాలని సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి సుప్రీం కోర్టు న్యాయవాది అయిన అరవింద్ సూద్‌ను పిలిపించింది. అరవింద్ సూద్ గురువారం హైకోర్టులో సింగరేణిలో 12 సంఘాలు ఎన్నికలు వాయిదాను కోరుతున్నాయని, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉన్నందున ఎన్నికలు వాయిదా వేయాలని వాదించారు. సింగరేణి ప్రాంతం, మావోయిస్టుల ప్రభావితం ఉంటుంది, కావున శాంతిభద్రతల సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం ఎన్నికలు జరపడం సాధ్యం కాదని పేర్కొంటూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత సింగరేణిలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరుపుతామని హైకోర్టును కోరారు. తర్వాత యూనియన్ తరపున అడ్వకేట్ వాదిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఎన్నికలు కావాలని తెలిపిన తర్వాతనే, చీఫ్ లేబర్ కమీషనర్ ప్రస్తుత డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ గారైన శ్రీనివాస్ గారిని ఎన్నికల షెడ్యూల్‌ను కూడా విడుదల చేశారు. కావున షెడ్యూల్ ప్రకారమే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని కోర్టును కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు ఈ కేసును ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. కావున ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. ఎన్నికలు ఆగే సూచన కనిపించడం లేదు. కావున ఈ నెల 6,7 తేదీల్లో బీఎంఎస్, ఏఐటీయూసీ యూనియన్లు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నాయి. 7వ తేదీ వరకు నామినేషన్ వేయని సంఘాలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. కావున ఎన్నికల ప్రక్రియపై కొన్ని కార్మిక సంఘాలు చేసుకున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

## ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 5 - (ప్రభాతవార్త): ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి (ఫోక్సో స్పెషల్ జడ్జి) ఎం.శ్యాంశ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2022 జూలై 27న మైనర్ అమ్మాయిని దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బొందల వెంకటరమణ అసభ్యంగా ప్రవర్తించారని, తన తల్లి పీఎస్ దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై ఎం.రవి కుమార్ ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునగా దర్యాప్తు చేయగా, అప్పటి ఇన్‌స్పెక్టర్ డి.రమేష్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో పది మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో సెక్షన్ 8 ఆఫ్ పోక్సో యాక్టు ప్రకారం నాలుగు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, పదివేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీలు పీవీడీ లక్ష్మీ, రావి విజయకుమార్‌లు నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, పీఎస్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ వద్దే నవీన్‌లు సహకరించారు.

# పేదలకు వరం గృహలక్ష్మి పథకం

-బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
-ఇచ్చిన మాటను బీఆర్ఎస్ నిలబెట్టుకుంది
-కేసీఆర్‌కు అండగా నిలవాలి
-సాకారమైన పేదల సొంతింటి కల
-నియోజకవర్గ వ్యాప్తంగా మూడువేల మందికి అందనున్న గృహలక్ష్మి పథకం
-గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్





ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: పేద, సామాన్య ప్రజలకు అందిస్తున్న వరం గృహలక్ష్మి పథకం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన పత్రాలను గురువారం భక్త రామదాసు కళాక్షేత్రంలో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ పత్రాల పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలనెరవేర్చిన మహానుభావుడు, ఆత్మబంధువు మన సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని వారు ఉండకూడదు అనేదే కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి వర్తింప జేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక గృహలక్ష్మి పథకమని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. తెలంగాణలో సంపద పెంచి, పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా ఉందని, బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. మళ్ళీ ఇలాంటి పథకాలు మనకు పూర్తి స్థాయిలో అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఏఎంసీ ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు దాదే అమృతమ్మ సతీష్, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి రావు, పగడాల శ్రీవిద్య నాగరాజు, శీలంశెట్టి రమా వీరభద్రం, మడురి ప్రసాద్, బుర్రి వెంకట్ కుమార్, మాటేటి అరుణ, పసుమూర్తి రాం మోహన్, బుడిగం శ్రీను, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్‌కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం పట్టణానికి చెందిన టూ వీలర్ మెకానిక్ గత 30 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో జీవనం కొనసాగిస్తున్నారు. గత నెల 7వ తేదీన మధ్యాహ్నం బండి రిపేరు చేసి కష్టమరుకి తిరిగి ఇచ్చివస్తుండగా హఠాత్తుగా గుండె పోటు రావడంతో హాస్పిటల్ తరలిస్తుండగా మార్గం మధ్యలోనే చనిపోయాడు. గురువారం వారాల వెంకన్న భార్య శ్రీలక్ష్మికి ఖమ్మం కార్పొరేషన్ 2 వీలర్ మెకానిక్ యూనియన్ తరపున రూ.30,000 చెక్కును ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో వెంకన్న భార్య శ్రీలక్ష్మికి చెక్కును అందించారు. అధ్యక్షుడు కొండల్‌రావు మాట్లాడుతూ.. సభ్యత్వం కలిగిన మెకానిక్‌కి యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, శ్రీను, మురళి, రమేష్, గంగరాజు, నాగేశ్వరావు, రవి, బ్రహ్మం, లాలయ్య, శేషు, వెంకట్, సుభాని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానికి విరాళం

భద్రాచలకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ వాస్తవ్యులు మల్లేశ్వరిరాజు, బగారు రాజు దంపతులు రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకస్వాములు అనుబంధ దేవాలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## కొండవాయి గ్రామంలో వన్యప్రాణుల రక్షణ వారోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలో ఉన్న కొండవాయి గొత్తికోయ గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వణ్యప్రాణుల రక్షణ వారోత్సవాలు గురువారం దుమ్ముగూడెం రేంజ్ అధికారి కనకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నివసిస్తున్న గొత్తికోయ గిరిజనులతో సమావేశమై వణ్యప్రాణులను సంరక్షించుకోవాలని, వన్యప్రాణాలను వేటాడటం చట్ట రీత్యా నేరమని ప్రజలకు అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. వన్యప్రాణులను వేటాడితే చట్ట రీత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో నీటి కోసం వన్యప్రాణులు వస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, వాటిని రక్షించాలని ప్రజలకు తెలిపారు. పొలాల్లోని అడవి పందులు కనిపిస్తే వాటిని వేటాడవద్దని, ఎర్రటి గుడ్లు చూపిస్తే అవి బెదిరి పారిపోతాయని తెలిపారు. వన్యప్రాణాలను వేటాడడానికి ఉచ్చులు పెట్టరాదని వణ్యప్రాణాలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దుమ్ముగూడెం రేంజర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సిబ్బంది నంద, సృజన్‌కుమార్, అనార్కలి, దుమ్ముగూడెం అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ షేక్ మక్బూల్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: 23వ డివిజన్ ముస్తఫా నగర్ మజీద్ ప్రక్కన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌ను కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఎలక్ట్రిసిటీ ఏడీ రమేష్ కలిసి కొబ్బరికాయ కొట్టి గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ.. ఈ ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటి 100 కేవీ, రూ.10లక్షల ఖర్చుతో కూడుకున్నదని, దీని వల్ల ముస్తఫా నగర్ మజీద్ పక్కన, వెనుక, ముందర, పోలాస్ వరకు, అదేవిధంగా శాంతినగర్ నుండి ముత్యాలమ్మ గుడి వరకు ఉన్న కరెంటును వినియోగించే ప్రజలకు లోడ్ తగ్గుతుందని, ఇది మన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారం వల్ల సాధ్యం అయిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు. దీనివల్ల ప్రజలు కూడా కరెంటు ఆఫ్ అండ్ ఆన్ కాకుండా, ఇబ్బందులు పడకుండా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు షేక్ ఇలియాజ్ పాషా, జీవీఏల్ నర్సింహారావు, డివిజన్ నాయకులు తిరుమల శెట్టి జయప్రకాశ్, జమాల్, ముజ్జుబాయ్, మునాఫ్, మురళి, జునీత్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, డివిజన్ పెద్దలు మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ పీవోకు సమర్పించిన జీఎస్‌పీ



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచలంలో గురువారం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాచలం టౌన్‌లో ఉన్నటువంటి నిరుపేద గిరిజనులు గత 20 సంవత్సరాల నుండి అద్దెఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా నిరు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయిస్తామని, గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని, ఆ విధంగా భద్రాచలం టౌన్‌లో ఏజెన్సీ ప్రాంతానికి కేంద్ర బిందువైన భద్రాచలం టౌన్‌లో గత తహిసిల్దారు ఉన్నతాధికారుల ఆదేశాలతో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి అసలైన లబ్ధిదారులను గుర్తించి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో ఫిబ్రవరి 8న గ్రామసభ తీర్మాణం చేసి లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలని, గ్రామసభ ఏర్పాటు చేసే కొంతమంది గిరిజనేతరులు మహిళలను ఉషి కొలిపి రచ్చ రచ్చ ఏసి నిలుపుదల చేశారని ఆరోపించారు. అసలు ఏజెన్సీలో ముందుగా ఆదివాసీలకు తగు న్యాయం జరగాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఇక్కడ రాజకీయ ప్రక్రియలో చూస్తే అసలైన లబ్ధిదారులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, గతంలో చూసుకుంటే డబుల్ బెడ్ రూమ్ కేటాయింపులో అధికార పార్టీకి చెందిన నాయకులే మీకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తాము అని కొంత మొత్తం పైసలు వసూలు చేసుకున్న సంఘటనలు కనబడుతున్నాయని, అలాగే అప్పుడు కేటాయించిన లబ్ధిదారుల్లో చాలా మంది వ్యాపారస్తులే ఉన్నారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించకపోతే లబ్ధిదారులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమరం భద్రమ్మ, కాక సమ్మక్క, కోడి నాగమణి, సోడి కృష్ణ, కుమారి, బోడిక పద్మ, జజ్జర సమ్మక్క పాల్గొన్నారు.

# తాగునీటికి శాశ్వతం పరిష్కారం

**-ప్రభుత్వం నాకు పూర్తిగా సహకారం అందజేసింది**
**-ఇన్ని కోట్ల నిధులు ఏ నియోజకవర్గానికీ ఇవ్వలేదు**
**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**







**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 21వ డివిజన్ శ్రీ చైతన్య స్కూల్ వద్ద గల ఎంఎస్ఆర్ హిల్స్ నందు మల్లెల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడుతూ.. నగర ప్రజల కోరిక మేరకు వారికి అవసరం ఉన్న ప్రతి చోట రోడ్లు, డ్రైన్‌లు వేశామని, ఇంటింటికి త్రాగు నీరు అందించామని అన్నారు. నగరంలో తీవ్ర త్రాగునీటి సమస్య నుండి నేడు త్రాగునీటికి శాశ్వతం పరిష్కారం చూపించగలిగామని అన్నారు. పనులు వేగంగా జరిగి నగరం అభివృద్ధి చెందిందని, ఇలా అభివృద్ధి క్రమంలో నిధులు చాలా అవసరం అన్నారు. అందుకు ప్రభుత్వం నాకు పూర్తిగా సహకారం అందజేసిందని, ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహాకారం వల్లే ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఇన్ని కోట్ల నిధులు ఏ నియోజకవర్గంకు ఇవ్వలేదని, ఖమ్మం ప్రజల అదృష్టం అనే చెప్పాలన్నారు. నేడు ఖమ్మం నగరంలో హైదరాబాద్ తరువాత అంతటి మౌళిక సదుపాయాలు ఉన్నాయని అన్నారు. నగరంలో ప్రత్యేకంగా సీసీ రోడ్లు వేసి ప్రజా రవాణాను మెరుగు పరచగలిగిమని, తద్వారా నగరం వేగంగా విస్తరించిందని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు రోడ్లు, కాల్వలు, విద్యుత్ సరఫరా, తాగునీరు, వీధి దీపాలు ఇలా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఈ సమ్మేళనంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ ఆళ్ల నిరిషా అంజిరెడ్డి, ప్రశాంతి లక్ష్మీ, గరికపాటి వేంకటేశ్వర రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మంచితనానికి మారు పేరు షేక్ మదార్ సాహెబ్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత, మాజీ గ్రంధాలయ చైర్మన్, మాజీ కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ 7వ వర్ధంతి సందర్భంగా 23వ డివిజన్ పరిధిలో గల పాకబండ పార్క్ నందు డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ.. మదార్ సాహెబ్ వారు క్రింది స్థాయి నుండి వచ్చి మారుమూల గ్రామం నుండి ఖమ్మంలో విద్యను అభ్యసించి రాజకీయ రంగంలో ప్రవేశించి ఆనాడు ఎన్‌టీఆర్ మీద ఉన్న అభిమానంతో వారికి అభిమానిగా ఉండి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యి ఆయన కౌన్సిలర్‌గా ప్రజలకు ఎంతో సేవ చేశారని, డబ్బు మీద వ్యామోహం లేకుండా సాధారణ జీవితం అనుభవించారని, నేను వారికి అల్లుడు అని చెప్పుకోవడానికి ఎంతో గర్వ పడుతున్నానని చెప్పారు. అంతేకాకుండా ఆయన పేదల పక్షపాతి అని, వారి కుటుంబంలో అందరి అభివృద్ధికి సహకరించారని, మంచితనానికి మారు పేరు అని కొనియాడారు. ఆ తరువాత రాష్ట్ర విభజన అనంతరం కేసీఆర్ మీద అభిమానంతో టీఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయి కూడా ప్రజలకు ఆయన ఎంతో సేవ చేరాని, ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే అని మక్బూల్ తెలియ జేశారు. జోహార్ మదార్ సాహెబ్, అమర్ రహే మదార్ సాహెబ్ అని వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మొహ్మద్ జాన్, ఉస్మాన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ ఇలియాజ్ పాషా, జీవీవీఎల్ నర్సింహారావు, ముజ్జుభాయ్, జయప్రకాష్, జమాల్, లాల, మురళీ, మునాఫ్, వెంకటేశ్వర్లు, జునీత్, కరీముల్లా, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో మహిళా సాధికారత సెంటర్ ఆఫ్ ఎక్సలైన్స్ ప్రారంభం





**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 3, ప్రభాతవార్త ః**
మహిళా సాధికారత కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హనీ వెల్ బహుళ జాతి కంపెనీ ఐసీటీ అకాడమీ వారిచే 15రోజుల పాటు యుఐపాత్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ వర్క్‌షాప్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో 15రోజుల పాటు ఐసీటీ అకాడమీ సౌజన్యంతో హనీ వెల్ బహుళ జాతి కంపెనీ ద్వారా యూపీఐ పాత్ రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ మీద నేటి నుండి 4వ సంవత్సర సీఎస్సీ, సీఎస్ఎం, ఈసీఈ, ఈఈఈ విద్యార్థినులకు వర్క్‌షాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం షేక్ గౌస్ పాషా, రిలేషన్షిప్ మేనేజర్ ఐసీటీ అకాడమీ వారు మాట్లాడుతూ.... ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అకాడమీ ఆఫ్ తమిళనాడు అనేది భారత ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ యొక్క కన్సార్టియం ద్వారా ఏర్పడిన సంఘం ఐసీటీ ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి , నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక అభివృద్ధి, యువత సాధికారత, డిజిటల్ సాధికారత, ఇండస్ట్రీ ఇన్సిట్యూట్ ఇంటరాక్షన్, డిజిటల్ సాధికారత మొదలగు వాటి మీద అధ్యాపకులకు విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీటీ అకాడమీ వారు ప్రియదర్శిని మహిళల కళాశాలలో అవగాహన ఒప్పందనాన్ని కుదుర్చుకొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డా॥ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.... సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, మహిళా సాధికారత కోసం ఐసీటీ అకాడమీ వారు తమ కళాశాలను ఎన్నుకోవడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ఐసీటీ అకాడమీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపల్ డా॥ బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.







## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా జంతు సంరక్షణ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం, అక్టోబర్ 5, ప్రభాతవార్త ః**
శ్రీనగర్ కాలనీ రెజొనేన్స్ స్కూల్‌లో ప్రపపంచ జంతు సంరక్షణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.... ప్రపంచ జంతు సంరక్షణ దినోత్సవాన్ని ప్రతి ఏడాది అక్టోబర్ 4న నిర్వహిస్తున్నామని, మనుషుల స్వార్ధానికి అరణ్యాలనే ఆవాసం చేసుకున్న ఎన్నో జంతువుల మనుగడకు ప్రమాదం కలుగుతుందంటూ కొన్ని లక్షల జంతువులు అంతరించిపోయే పరిస్థితులు ఉన్నాయని ఐక్యరాజ్య సమితి పలు అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయన్నారు. జంతువులు అంతరిస్తే చివరకు మనిషి మనుగడకు ముప్పు తప్పదని, ప్రపంచంలో జీవవైవిద్యం సజావుగా ఉంటేనే భూమి మీద మనుషుల మనుగడ సజావుగా ఉంటుందన్నారు. అనంతరం డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని వివిధ జంతువుల వేషధారణలో వచ్చిన చిన్నారులను అభినందిస్తూ, జంతువుల సంరక్షణకు ప్రతిరోజు శ్రద్ద వహించాల్సిన అవసరం ఉందంటూ అంతరించి పోతున్న మొక్కలు, జంతువులపైన అవగాహన, వాటిని రక్షించడానికి విద్యార్థులు సిద్దంగా ఉండానల్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారి శక్తితో మహిళలకు రుణాలు

**యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ హన్మంత్‌రెడ్డి**

**ఖమ్మం, అక్టోబర్ 5, ప్రభాతవార్త ః**



యూనియన్ నారి శక్తితో మహిళలకు రుణాలను అందజేయడంతో పాటు వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీరోలు స్కూల్ ప్రాంగణలో సానిటర్ పాడ్ డిస్పెన్సింగ్ మెషిన్, సానిటర్ పాడ్ ఇన్సినేటర్ మెషిన్ అందజేశారు. సీఎస్ఆర్‌లో భాగంగా గ్రామంలో 5వ తరగతి చదువుతున్న కుమారి సహస్రని ఎంపికి చేయడం జరిగిందని, విద్య ఖర్చుల కొరకు ప్రతి ఏటా రూ. 2వేలు అకౌంట్‌లో తన 10వ తరగతి వరకు జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ప్రకాష్‌బాబు, సుందరకృష్ణ, మేనేజర్ అనిల్‌కుమార్, గ్రామ సర్పంచ్ అలివేలమ్మ, ఎంపీటీసీ మాలతి, బ్యాంక్ అధికారులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే రేగా కాంతారావు.**

**మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ప్రజల ఆశీర్వాదమే కొండంత అండ**

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో గురువారం తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు విస్తృతంగా పర్యటించి కొత్తగూడెం, ముత్తాపురం లక్ష్మీపురం, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. కొత్తగూడెం గ్రామంలో ఆర్అండ్‌బి రోడ్డునుండి కొమరంవారి గుంపు వరకు సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రత్యేక



మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. అల్లేరుగూడెం నుండి బర్లగూడెం వరకు సుమారు 2 కోట్ల 26 లక్షలరూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి నుండి భట్టుపల్లి మీదుగా వడ్డెర గుంపు,బుర్దారం రోడ్డు వరకు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం దిశగా దూసుకుపోతుందని ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపీపీ రేగా కాళిక,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య,మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తింపజేయాలని ధర్నా

మణుగూరు,అక్టోబర్05,ప్రభాతవార్త.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కుటుంబరావు,మండల పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు,దుర్గాల సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు,బీసీ రుణాలు,గృహలక్ష్మి,నిరుపయోగంగా వున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గిరిజన బంధు ఇవ్వాలని,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితిసభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ,ఎస్‌కే సర్వర్,నాయకులు వీరస్వామి,మంగి వీరయ్య,ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య,ఎస్కీ నాయుడు,జక్కు రాజబాబు,కన్నెబోయిన ప్రసాద్,ఆదరణ రాములు,మంద కోటి,కెవి నారాయణ, వార్డుసభ్యులు వజ్జ వెంకటేశ్వర్లు,వరలక్ష్మి,ప్రమీల, సుశీల, కొడిశాల వీరన్న,అణువు గంగయ్య,నెమళ్ల ఉపేందర్, ఇక్బాల్, అన్వర్, సతీష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన జెడ్‌పీటీసీ

అశ్వాపురం,అక్టోబర్05,ప్రభాతవార్త.



మండలంలోని సీతారామపురం,తుమ్మలచెరువు పంచాయతీలలో 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 13సీసీరోడ్ల నిర్మాణపనులకు గురువారం జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ శంకుస్థాపనలు చేశారు. సీతారామపురం పంచాయతీలో 7సీసీరోడ్లు,తుమ్మలచెరువు పంచాయతీలోని రామవరం,భీమవరం,కుర్నాపల్లికొత్తూరు 6సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం తుమ్మలచెరువు సర్పంచ్‌లు చాప ఉమాదేవి,బండ్ల సంధ్యారాణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, తుమ్మల చెరువు ఎంపీటీసీ తాటి పూజిత,ఏనుగుల సత్యనారాయణ,సూదిరెడ్డి గోపిరెడ్డి,కోరెం రామారావు,ఆతతాటి ఈశ్వర్,ఒర్రే కొమరయ్య,దొడ్ల రాంబాబు,తాటి వెంకటేశ్వర్లు,బొల్లు నరేష్,బెల్లి వెంకన్న,ఎం.డి జావెద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గౌతమీస్ఫూర్తి ఆర్థికసాయం

అశ్వాపురం,అక్టోబర్05,ప్రభాతవార్త.

అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులు లేని విద్యార్థిని విద్యార్థులకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ 132000రూపాయలు వెచ్చించారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో 26మంది విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి 5వేల రూపాయల నగదు, నోట్‌బుక్స్, రైటింగ్ ప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీనియర్ సభ్యులు కొలిశెట్టి సోమయ్య మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో 95వేల రూపాయలు,2022వ సంవత్సరంలో లక్ష రూపాయలు విద్యార్థులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ బి సులోచనారాణి,కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్,అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి,గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు కె రఘు,రామ్‌కుమార్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యకు అత్యధిక ప్రాధాన్యత

**-గ్రామీణ ప్రాంతాలకు గ్రంథాలయ సేవలు**

మణుగూరు,అక్టోబర్05,ప్రభాతవార్త.

రాష్ట్రప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వవిప్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో 5కోట్ల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ముత్యాలమ్మనగర్‌లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన లైబ్రరీ బిల్డింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ గ్రంథాలయశాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, గ్రంథాలయ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. ఎస్టీ ఎస్సీ బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి మధ్యతరగతి పిల్లలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలకే వర్తిస్తున్న సంక్షేమ పథకాలు

మణుగూరు,అక్టోబర్05,ప్రభాతవార్త.



రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే దక్కుతున్నాయని,దళితబంధు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ధనబంధుగా మారిందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం సీపీఎం పార్టీ కార్యాలయంలో నిమ్మల వెంకన్న అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్దిదారులను ఎంపికచేయడంతో అర్హులైన లబ్దిదారులు నష్టపోతున్నట్లు తెలిపారు. దళితబంధుకు ఒక్కొక్కరి దగ్గర రెండు నుండి మూడులక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం అర్హులైన పేదలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది కొరతవల్ల గ్రామాలలోని ప్రజలు విషజ్వరాలతో మూలుగుతున్నారని గ్రామాలలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు,పాయం నర్సింహారావు,గంప గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల సంచారం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది

**-గేదెను ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలు**

మణుగూరు రూరల్,అక్టోబర్ 05 ప్రభాతవార్త:



మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మూగజీవాల సంచారం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది. సురక్షాబస్టాండ్ నుండి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి వరకు రోడ్లపై పశువులు యథేచ్ఛగా తిరుగుతుడటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.. ఇందులో మూగజీవాలు మృత్యువాత, గాయాలపాలవుతుండగా.. వాహనదారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. బుధవారం రాత్రి సమయంలో మణుగూరు చేపల మార్కెట్‌కు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వస్తుండగా సాయిబాబు ఆలయం సమీపంలో గేదె అడ్డు రావడంతో దానిని తప్పించబోయి కిందపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు పక్కనే ఉన్న వందపడకల ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించారు. అదృష్టవశాత్తు వెనుక నుంచి ఎలాంటి వాహనాలు రాకపోవడంతో గాయాలతో బయట పడ్డాడు. రాత్రి సమయంలో ఆవులు,గేదెలు రోడ్డుపై అడ్డంగా పడుకొని ఉండటం, పశువుల ఆస్పత్రి,సాయిబాబా టెంపుల్ ప్రాంతాల్లో కారుచీకటిగా ఉండటంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పశువులను రహదారిపై వదలకూడదని, మూగజీవాలు రోడ్లపై సంచరిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసు వారు హెచ్చరించిన పశువుల యాజమాన్యం పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైన సంబంధిత అధికారులు, జంతుప్రేమికులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మహబూబాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ నాదే

## -ప్రచారం కోసం నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలి-ఆదివాసి రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్



**మహబూబాబాద్, ప్రభాతవార్త**

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ నాకే దక్కుతుందని అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారానికి సిద్దంగా ఉండాలని ఆదివాసి రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ పాలనపై ప్రజలు విసుగుచెందారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గిరిజన సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే పూర్తి బాధ్యత నాదేనని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై చైతన్యం కలిగించాలన్నారు. ఇటీవల జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ విడుదల చేసిన ఆరు గ్యారెంటి పథకాలను ఇంటింటికి గడపగడపకు చేరే విధంగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. తెలంగాణవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులను ఇంకా అధికారికంగా ప్రకటించలేదని స్క్రీనింగ్ కమిటీ పరిశీలన తర్వాత ఈ నెల 11 లేదా 12న ప్రకటించే అవకాశం ఉందని పెర్కొన్నారు. నాయకులు ఎవరు అపోహలకు గురికాకుండా ఉండాలన్నారు. సెంట్రల్ కమిటీ వారు సింగిల్ నామినేషన్ వేసిన నియోజకవర్గాల్లో మొదట అభ్యర్థులను ప్రకటించి మిగిలనవి తదనంతరం ప్రకటిస్తారన్నారు. సోషల్ మీడియాల్లో ఎవరికి తోచిన విదంగా టికెట్లపై ప్రకటనలు చేసుకుంటున్నారని పార్టీ నాయకులు, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. ప్రజల అభిప్రాయాలు, నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, కేటిఆర్‌లు అసత్య ప్రచారాలు మానుకోవాలని, మరిపెడలో 100పడకల ఆసుపత్రి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన హరీష్‌రావు ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ చచ్చిపోయిందని అనడం అస్యాస్పదంగా ఉందన్నారు. గత 40సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన రెడ్యానాయక్ పరిపాలించాడని ఇప్పటివరకు ఆసుపత్రిని నియోజకవర్గానికి తెలేకపోయాడని శిలాఫలకం వరకే మీ పని అని దాన్ని పూర్తి చేసేది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు కోసమే కొత్త డ్రామాకు తెరతీస్తున్నారని మండిపడ్డాడు. నీ పక్కనే కూర్చోబెట్టుకొని నీతి కథలు చెబుతున్నారు.. డోర్నకల్ ఎమ్మెల్యే ఇసుకదందా చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నీకు పార్టీలోకి రాకముందు రబ్బర్‌చెప్పులు, ట్రంకు పెట్టె ఉండేదని ఇప్పుడు వేల కోట్లు ఎలా వచ్చాయని ఇవ్వన్ని లంచాల రూపంలోనే సంపాదించారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నువ్వు పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె దొరకలేదా విద్యార్థులను రెచ్చగొట్టి నువ్వు పక్కకు తొలిగి ఈ రోజు 1200మంది విద్యార్థుల బలిదానాలకు కారణం నువ్వే అని ఆ 1200మంది కుటుంబాల్లో ఏ ఒక్కరినైనా ఆదుకున్నావా అని నిలదీశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు కాకముందే అంతంత మాత్రంగానే ఉండేదని ఇప్పుడు ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కో ఎమ్మెల్యే వేల కోట్లు సంపాదించారని అవి ఎలా వచ్చాయని అంత అవినీతితోనే సంపాదించారని మండిపడ్డాడు. మన దగ్గర ఉన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు భూమి ఎక్కడ కనబడితే అక్కడ గద్ద కొడిపిల్లను లాక్కెళ్లినట్లు లాగుతుడున్నాడన్నారు. ఇతను ఎమ్మెల్యే కాకముందు ఇతని ఆస్తులెంతో ఇప్పుడు ఆస్తులు ఎంత ఉన్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో మంత్రి దయాకర్‌రావు ఎలక్షన్‌ల కోడ్ వస్తుందని శిలాఫలకాలు వేస్తే సరిపోతుందని చెప్పకనె చెప్పాడన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ దొంగలముఠాకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్టిసెల్ రాష్ట్ర కోర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి గుట్టయ్య, ఆరెందుల వెంకటాచారి, రాంచంద్రు, పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు ఉద్యమకారుల ఉసురు తగులుతది



**బయ్యారం అక్టోబరు 5ప్రభాతవార్త :**

నీళ్లు నిదులు నియామకాల కోసం 2001నుండి 2014వరకు మలిదశ ఉద్యమంలో తెలంగాణ సాదన కోసం 1200వందలమంది అమరులైనారని,ఎందరో జైళ్ల పాళ్లు పోలీసుల లాఠీదెబ్బలు అనేక నిర్బందాల మద్యతెలంగాణ తెచ్చుకుంటే కెసిఆర్ సియం అయ్యాడని కాని ఉద్యమకారులను విస్మరించాడని కెసిఆర్‌కు ఉద్యమకారుల ఉసురు తగలక మానదని నాటి ఉద్యమకారులు తీవ్ర అవేదనతో అన్నారు.గత 3రోజులుగా మండల కేంద్రంలో రిలేనిరహార దీక్షలుచేపట్టారు .ఈసందర్బంగా నాటి ఉద్యమకారుడు రెంటాల బుచ్చిరెడ్డిమాట్లాడుతూ కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని తెలంగాణ ఉద్యమకారుల తెగింపు బలిదానాలవల్ల మాత్రమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఉద్యమకారులకు నెలకు 25వేల రూపాయలపెన్షన్ ఇవ్వాలని ఉద్యమకారుల పిల్లలకు ఉచిత వైద్యం అందించాలని భూమిలేని ఉద్యమ కారులకు250గజాల స్థలం 5లక్షలరూపాయలతోపాటు డబుల్ బెడ్‌రూం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గురువారం చేపట్టిన ఈ దీక్షలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అడిదెల వీరభద్రం,నాయిని శ్రీనివాస్‌రెడ్డి, గోపగానివెంకన్న,వన్నం రామారావు,బానోత్ మోహన్‌జీ, కోడిశ్రీనివాస్, కాసం ఉప్పల్‌రెడ్డి, మీసాలవెంకటయ్య, తంగేళ్ళపల్లి వీరభద్రం,దుండిరాజు, నిమ్మరబోయిన కనకయ్య, భయ్యగళ్ళశ్రీను, కుక్కల శరబందు,గుండాగాని రామనాధం,అవులలింగయ్య,గుండాలశ్రీనివాస్,జెల్లి ,నకిరయాదగిరి ,కాడబోయినవెంకన్న,అవిరే నారాయణ,వెంట్‌నారాయణ,పిట్టలవీరన్న,మెగర బోయిన శ్రీను,ఎకాంబరం ,గుగులోత్‌భద్రు, ఉప్పలయ్య,మదార్,బయగలశ్రీను,నిమ్మరబోయినవెంకన్న,కుక్కల ఎల్లయ్య శిద్రబోయిన శ్రీను,వెంకన్న, బాస్కర్,గుండ్లబాబు, సప్పావత్ బాస్కర్,గడ్డం వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**దేవరుప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

మండలంలోని నల్లకుంట తండా గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నల్లకుంట తండా గ్రామానికిచెందిన గ్రామ వార్డు సభ్యులు, బానోతు సుందర్, గ్రామ యూత్ అధనయక్షుడు నర్సింహ్మా, బిచ్య, రవి, లక్ష్మణ్, నరసింహ, దేవ, చంద్రు, రమేష్,సాయిలతోపాటు మరికొంతమంది రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి శాయశక్తులా కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం, గ్రామం అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రి దయాకర్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తాం అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త



## కొమరారంలో బతుకమ్మ చీరెలు పంపిణీ



**ఇల్లెందు రూరల్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరెను కానుకగా అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మండలంలోని కొమరారం గ్రామ పంచాయతీలో గురువారం బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం చీరెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ ఆడబిడ్డకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా కొమరారం పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్లు, కార్యదర్శులు కలిసి బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు.

## నేటి నుంచి ముఖ్యమంత్రి అల్పాహారం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

ఇల్లెందు పట్టణంలోని స్టేషన్‌బస్తీలో గల ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో ముఖ్యమంత్రి అలాహర కార్యక్రమాన్ని ఉదయం 8.30నిమిషాలకు ప్రారంభించనున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఉదయాన్నే చాలా మంది విద్యార్థులు అల్పాహారం చేయకుండానే పాఠశాలకు వస్తున్నారని ఫలితంగా విద్యార్థులు ఖాళీకడుపుతో మధ్యాహ్నం వరకు ఉండటం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక మెనూతో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న ఈ అల్పాహార కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో లాభదాయకమన్నారు.

## ఆరు గ్యారంటీ స్కీములపై ఊరూరా కాంగ్రెస్ ప్రచారం

**చిలుకూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త ;**

మండలంలోని మాధవగూడెం, పోలేనిగూడెం, బేతవోలు, చెన్నారిగూడెం, ఆచార్చులగూడెం, కొమ్ముబండ తండ, జెర్రిపోతులగూడెం, గ్రామాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జ్రలకు అందించే ఆరు గ్యారంటీ స్కీముల పై రెండవ రోజైన గురువారం ఊరూరా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిరంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకురుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి పుల్లారావు. మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు, సీనియర్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, ప్రబాకర్, బుడిగం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు, క్రీడా కిట్టు పంపిణీ

**చిలుకూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త ;**

మండలకేంద్రంలోని రైతు వేధికలో గురువారం మహిళలకు చీరలను, యువకులకు క్రీడా సామాగ్రిని కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ ఛేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే తెలంగాణ అభివృద్ధి చేందిందన్నారరు. కెసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పంచాయితీ కార్యదరుశలను ఉద్యోగులుగా మార్చినందుకు ఎమ్మెల్యేను సత్కరించారు. రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు దొడ్డా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కోప్షన్ సభ్యులు జానీమియా, సొసైటీ చైర్మణ్ అలసకాని జనార్ధన్, బాషం సైదులు, నాయకులు బెల్లంకొండ నాగయ్య, తాళ్లూరి శ్రీను, వట్టికూటి నాగయ్య, ఎస్‌కె పాషా, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాలలో స్థానిక యువతికి మొదటి ర్యాంక్



*దమ్మపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళల విభాగంలో దమ్మపేట పట్టణానికి చెందిన యువతి మొదటి ర్యాంక్ సాధించారు. దమ్మపేటలో సాధారణ హమాలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్న భోగి సత్యం, అంగన్‌వాడీ కార్యకర్త రమణ దంపతుల కుమార్తె భోగి సమ్మక్క కానిస్టేబుల్ ఫలితాల్లో మొదటి ర్యాంక్ సాధించింది. దీంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. తమ కుమార్తె కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తమ కుమార్తె ఎన్నో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాక్షించారు. అదే విధంగా దమ్మపేటకు చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రతీ రోజు విద్యార్థుల హాజరు నమోదు చేయాలి



*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
పాఠశాలల్లో విద్యార్థుల హాజరును ఎఫ్‌ఆర్ఎస్ యాప్ ద్వారా ప్రతీ రోజు ఉదయం 10 గంటల కల్లా నమోదు చేయాలని ఎంఇఓ కృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. మద్యాహ్న భోజన పథకం, యుడైస్, బడి బయట పిల్లలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. 6వ తేదీ నుండి సిఎం అల్పాహార పథకం ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను సత్కరించి ఆహ్వానం పలికారు. విద్యా సంబంధమైన అన్ని కార్యక్రమాల్లోనూ మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని ఎంఇఓ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి



*పినపాక, అక్టోబర్ 05, ప్రభాతవార్త*
కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం అధ్యక్షతన గురువారం బూత్‌లెవల్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. టిపిసిసి సభ్యులు, డాక్టర్ చందా సంతోష్ కఉమార్, సీనియర్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కమిటీలు నిర్వహణ వలన క్షేత్రస్థాయిలో పార్టీ బలం చేకూరుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకఇ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలపించాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తెలియజేయాలని సూచించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడిగ నాగయ్య, పేరం వెంకటేశ్వర్లు, గీదా సాయి, పొనుగోటి చందర్‌రావు, పడాలరాము, బోడ రమేష్, పాయం సమ్మక్క, కొంబతిని శ్రీను, తోలేం అర్జున్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు, జీవో 58 పట్టాలు పంపిణీ



*దమ్మపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో గురువారం దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కానుకగా ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరలను శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పంపిణీ చేశారు. మండలానికి మొత్తం 12960 బతుకమ్మ చీరలు అందాయని తెలిపారు. పలువురు మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా జీవో 58 పట్టాలను ఆరుగురు లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపిడిఓ నాగేశ్వరావు, తహశీల్దార్ ముజాహుద్దీన్, దొడ్డాకుల రాజేశ్వరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యులు శ్రీనివాసరావు, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గిరిజన నృత్య ప్రదర్శన



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
కొండకోనల్లో నివసించే కొండరెడ్లకు ఓటు హక్కు కల్పనకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ టెక్ మహీంద్ర లెర్నింగ్ కేంద్రంలో ఓటుహక్కు నమోదు, ఓటు హక్కు



వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండలానికి చెందిన కొండరెడ్లు కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన గిరిజన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందుకు గాను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా మాట్లాడుతూ జిల్లా నుండి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం ఆకర్షణంగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కానుకగా ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరలను గురువారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పంపిణీ చేశారు. పట్టణంలోని రైతు వేదిక వద్ద మహిళలకు అందజేసిన అనంతరం మెచ్చా మాట్లాడారు. కెసిఆర్ రాష్ట్రంలో ఆడపడుచులకు కానుకగా ప్రతీ ఏడాది బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతీ పథకం అన్ని వర్గాల ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, వైస్ ఎంపిపి ఫణీంద్ర, బిఆర్ఎస్ నాయకులు సత్యవరపు సంపూర్ణ, పైడి వెంకటేశ్వరావు, యుఎస్ ప్రకాషరావు పాల్గొన్నారు.




## మద్యాహ్నభోజన కార్మికుల విన్నూత్న నిరసన



*దమ్మపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
పలు డిమాండ్‌ల సాధనకై సిఐటియు అనుబంధ మద్యాహ్నభోజన కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో మద్యాహ్నభోజన కార్మికులు చెవిలో పువ్వు చేతిలో చిప్పతో నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం మద్యాహ్నభోజన కార్మికులకు మెనూ చార్జీలు పెంచాలని, గౌరవ వేతనం ఇవ్వాలని, ఇతర డిమాండ్‌లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, సత్యవతి, జ్యోతి, సరోజిని, మంగ, ముత్యాలు పాల్గొన్నారు.

## విశ్వరూప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



*దమ్మపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విశ్వరూప పాదయాత్ర వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ కొలికపోగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ నుండి నవంబర్ 4వ తేదీ హైదరాబాద్ వరకూ విశ్వరూప పాదయాత్ర తలపెట్టారని ఈ పాదయాత్రలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు కాంతారావు, ముసలయ్య, రావూరి వీరయ్య, రాయల పుల్లారావు, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల విజయోత్సవ సభ



*దమ్మపేట, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదురుగా గల సమ్మె శిబిరం వద్ద మండలంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు గురువారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి నాయకులు పిట్టల అర్జున్, యార్లగడ్డ భాస్కరరావులు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం గ్రాడ్యూటి సౌకర్యం, ఐఆర్ వర్తింపు చేయడం అంగన్‌వాడీ టీచర్‌ల, ఆయాల, మినీ టీచర్‌ల సమైక్య పోరాట విజయం అని అన్నారు. ఇప్పుడు సాధించిన విజయాలతో రానున్న కాలంలో సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మ, రాణి, జ్యోతి, జయ, సూరమ్మ, సిపిఎం నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, శివకృష్ణ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్‌కు భారతరత్న ఇవ్వాలి



వైరా,అక్టోబర్05,ప్రభాతవార్త:

కేంద్రం ప్రభుత్వం హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్.స్వామినాధన్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా మండలం, గొల్లెనపాడు, పాలడుగు గ్రామాల్లో గురువారం కిలారు శ్రీనివాసరావు, షేక్ మజీద్ అధ్యక్షతన జరిగిన డాక్టర్ ఎంఎస్.స్వామినాధన్ సంస్మరణ సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు, తర్వాత దశాబ్దాలలో సరైన ఆహారం ఉత్పత్తులు లేక దేశ ప్రజలు ఆకలితో లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, ఆహార భద్రత కోసం హరిత విప్లవ విజయవంతం చేసిన ఎంఎస్.స్వామినాధన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రూ.30కోట్ల పనులకు శంకుస్థాపన



వైరా,అక్టోబర్05,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో రూ.30కోట్ల అభివృద్ధి పనులకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.30కోట్లను కేటాయించడం జరిగిందని, ఈ నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అనాననరు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామగ్రామాన అభివృద్ధి కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం నాయకులు వనమా విశ్వేశ్వరరావు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మరికంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



కొణిజర్ల,అక్టోబర్05,ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ 8వ రోజు సమ్మెకు టిఎస్ ఇంటర్ సంఘం తరపున టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, సిఐటియు జిల్లా నాయకులు రామారావుతో కలిసి సంఘీభావం తెలియజేశారు. పెంచిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని, సామాజిక భద్రత కలినపంచాలని, జీవో నెంబర్ 8 ప్రకారం చెల్లించని ఏరియర్స్‌ను వేతనాలతో చెల్లించాలని, గుర్తింపుకార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వర్కర్లకు కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని, అక్రమ తొలగింపులు అరికట్టాలని, రాజకీయ వేధింపులను ఆపాలని, వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌళిక వసతులను కల్పించాలని, ప్రమాద భీమా ఈఎఫ్ సౌకరనయం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇప్పించాలని సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ క్యాక్రమంలో షేక్ రంజాన్, హనుమా, శాంతి, కనపర్తి గిరిబాబు, రామారావు, అన్నారపు వెంకటేశ్వర్లు, కొలిపాక పద్మ, మంగా కవిత, తిరుపతమ్మ, కాట్టమ్మ, సైదమ్మ, లింగాల మణమ్మ, సుజాత, నాగేంద్ర, సుశీలం, పద్మావతి, వనిజ, సక్కుబాయి, బేబిరాణి, సుక్కమ్మ, రోషమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు బతుకమ్మ చీరల పంపిణీ

కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లి రైతు వేదికలో శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ కె.లక్ష్మి, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి గురువారం తెలిపారు.అనంతరం ఊట్కూరు,కామేపల్లి, ఆర్‌కెపురం, కెప్టెన్‌బంజర, మద్దులపల్లి, లాల్యాతండా, ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభం,శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు పిఆర్ ఏఈ వాసు తెలిపారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, లబ్దిదారులు,మహిళలు, గ్రామస్తులు పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# అంగన్వాడీల విజయోత్సవ సభ



కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

కామేపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు స్థాయి విజయోత్సవ సభను కొత్తలింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు డి.పాపారాణి అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడారు.అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో సాధించిన ఫలితాలను డి.పాపారాణి వెల్లడించారు.సమ్మెలో ఉన్నప్పుడు మాట్లాడామనే ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేయటం, 2సార్లు ప్రభుత్వం చర్చలు జరపటం, పీఆర్సీ కమిటీ వేయటం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 5శాతం ఐఆర్ వర్తింప చేయటం, పీఆర్సీ పైనల్ చేసేటప్పుడు వేతనాలు పెంచుతామని చెప్పటం జరిగిందన్నారు.అదే విధంగా రిటైర్‌మెంట్ బెనిపిట్స్ టీచర్స్‌కు రూ.2లక్షలు, హెల్పర్స్‌కు రూ.1లక్ష పెంచుతామని చెప్పారని, ఆసరా పెన్షన్ వర్తింపు 65సంవత్సరాల లోపు రిటైర్మెంట్ కోరితే, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పారని మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా కేంద్రం ఇప్పటికే ఆప్ గ్రేడ్ చేస్తూ గైడ్లెన్స్ ఇచ్చిందని, రాష్ట్రం కూడా గైడ్ లైన్స్ ఇస్తామని చెప్పారని తెలిపారు.పనిభారం తగ్గింపు కోసం ఒకే యాప్ ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం మేము ఇప్పటికే లేఖ రాశామని చెప్పారని, రూ. 2లక్షల ప్రమాద భీమా సౌకర్యం అమలు చేస్తామని చెప్పారని తెలిపారు.ప్రతి నెల 14వ తేదీన వేతనాలు ఇవ్వడం, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని చెప్పారని తెలిపారు.మే నెల సెలవులు, టీఎ, డీఎలు, ఆగస్టు 18న ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలలో మిగిలిన అంశాలు పరిష్కారం చేస్తామని చెప్పారని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఆదిలక్ష్మి, పద్మ, విజయ కుమారి, బేబీ, సరిత, ఉపేంద్రమ్మ, లక్ష్మి, ఝాన్సీ, వెంకటలక్ష్మి, శ్రీలక్ష్మి, బి.సత్యవతి, జ్యోతిలక్ష్మి, శిరోమణి, కోటమ్మ, ఎస్.బేబీ పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కొలువుకు శ్రీకాంత్ ఎంపిక

కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:

ముచ్చర్ల గ్రామంలో మేనమామ నల్లమోతు నీలయ్య, బేబీ దంపతుల ప్రోత్సాహంతో తూము శ్రీకాంత్ కానిస్టేబుల్ కొలువును సాధించాడు.ఐదేళ్ళ క్రితం శ్రీకాంత్ తల్లిదండ్రులు తూము బుచ్చయ్య, సీతమ్మ మృతి చెందారు.దీంతో శ్రీకాంత్ చదువు ఆగిపోకుండా మేనమామ బీటెక్ వరకు చదివిం చాడు.పోటీ పరీక్షలకు కూడా సహాకరిం చడంతోన కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించాడు.కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందేందుకు సహకారం,తోడ్పాటు అందించినందుకు మేనమామ దంపతులకు శ్రీకాంత్ గురువారం కృతజ్ఞతలు తెలిపారు.కాగా శ్రీకాంత్ కానిస్టేబుల్‌గా నియమితులైనందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు

కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త :

మండల పరిధిలోని గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన గురువారం తెలిపారు.2నెలల పాటు గ్రామాల్లో అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ముమ్మరంగా వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.శిబిరాలను రోగులతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్య శిబిరాలలో పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు..ప్రతి మంగళవారం కామేపల్లి పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నందున మహిళలు వినియోగించుకోవాలని కోరారు.




# 6 గ్యారంటీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి...

కారేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారంటీ పథకాల పట్ల మంచి స్పందన లభిస్తుందని 6గ్యారంటీ లే కాంగ్రెస్ ను గెలిపిస్తాయని ఆ పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సీతారంపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... కాంగ్రెస్ గ్యారెంటీలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత అనే 6గ్యారంటీలను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి ప్రజలకు వివరిస్తూ.... వాల్ పోస్టర్స్ రూపంలో ప్రజల్లో ఇప్పటికే విస్తృతంగా ప్రచారంచేస్తున్నామని తెలిపారు. వైరా నియోజకవర్గంలో అధిష్టానం నిర్ణయించిన కాంగ్రెస్ అభ్యర్ధి విజయానికి నాయకులు, కార్యకర్తలు అందరూ ఇప్పటినుంచి అహార్నిశలు కృషి చేయానలి కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జగన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమావేశాన్ని బహిష్కరించిన ఆశా వర్కర్లు



కారేపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త :

స్దానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఆశా వర్కర్ల సమావేశాన్ని ఆశా వర్కర్లు బహిష్కరించారు. వైద్య సిబ్బందిని సమావేశానికి రాకుండా అడ్డుకున్నారు. సీఐటీయు మండల కార్యదర్శి కె నరేంద్ర మాట్లాడుతూ.... ఓవైపు ఆశ వర్కర్లు తమ సమస్యల సాధన కోసం సమ్మె చేస్తుంటే వైద్య సిబ్బంది సమావేశాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. వైద్యాధికారి భూక్యా సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు వైద్యాదికారి ప్రకటించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశావర్కర్ల సమ్మెకు ఉసిరికాయలపల్లి సర్పంచ్ మద్దతు మద్దతు తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో సీఐటీయు మండల కన్వీనర్ కె నరేంద్ర, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి మేదరి మందుతాగి స్వరూప, విక్టోరియా భారతీ, నాగమణి, నర్సమ్మ, వర్కర్ సీనియర్ మండల అద్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగా కళ్యాణి, సుజాత, కుమారి, దేవి, సరోజ, కమిలి తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురుకు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు

కారేపల్లి,అక్టోబర్ 5, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ నియామక పలితాల్లో సింగరేణి మండలంలో 7గురుకు పైగా ఎంపికైయ్యారు. మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కుర్ర గౌతమ్ కుమార్, గోవింద్‌తండాకు చెందిన బానోత్ సురేష్, సూర్యతండాకు చెందిన జరుపుల వీరన్న, సండలగూడెం గ్రామానికి చెందిన బాదావత్ వీరన్న, బాదావత్ సురేష్, బాదావత్ మునేష్‌లతో పాటు మాణిక్యారం గ్రామానికి చెందిన వ్యక్తి ఎంపికైయ్యారు. కాగా మండలంలో పలువురు అభ్యర్థులు 2,3మార్కుల తేడాతోనే ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. కాగా చండలగూడెం నుండి అన్నదమ్ములు వీరేష్, సురేష్‌లు ఎంపిక కావడం విశేషం.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నడిగూడెం, అక్టోబర్ 5 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరింది. సెప్టెంబర్ 28న సమ్మెను ప్రారంభించారు. గురువారం ఎంఆర్‌పి కార్యాలయం ముందు భోజన పథక కార్మికులు సమ్మె నిర్వహించారు. పలువురు నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. మండల సిఐటియుకన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న భోజన పథక బిల్లులలు చెల్లించాలని కోరారు.

# మోడల్ ఐసిడిఎస్ భవనానికి భూమి పూజ

- రూ. 9.23 కోట్లతో కల్లూరు మేజర్ పంచాయితీలో శంకుస్థాపనలు- సండ్రకు అడుగు అడుగునా నీరజనాలు

కల్లూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త
కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ ఎన్ఎస్పిలో గల సుమారుగా రూ. 50 లక్షల ఎస్డిఎఫ్ నిధులతో మోడల్ ఐసిడిఎస్ భవనానికి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం భూమి పూజ చేశారు. అనంతరం కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లకు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అంగన్వాడీ టీచర్లకు అధికంగా వేతనం ఇచ్చేది కేవలం తెలంగాణ రాష్ట్ర సర్కారే అని వారికి ఆయన గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేది కూడా తెలంగాణ రాష్ట్రసర్కారే అని సండ్ర ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా కల్లూరులోని కప్పలబంధం వెళ్ళే రోడ్డులో దారి వెంట నూతనంగా నిర్మించిన విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, గోదామును ఒక కోటి 20 లక్షల రూపాయలతో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, కల్లూరు సొసైటి ఛైర్మన్ బోబోలు లక్ష్మణరావులతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అంతే కాకుండా కల్లూరులోని రామనగర్ ఏరియాలో





సుమారుగా రూ. 84 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను సండ్ర ప్రారంభించారు. అందులో భాగంగా కల్లూరులోని ముస్లిం సోదరులకు రూ. 75 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న షాదీఖానా భవనంకు ఆయన భూమి పూజ చేశారు. రూ. 5 కోట్ల ఆర్అండ్బి నిధులతో మండల పరిధిలోని పుల్లయ్య బంజర్లో శంకుస్థాపన చేశారు. అలాగే పుల్లయ్య బంజర్ ఎస్సీ కాలనీ నుండి ఎన్ఎస్పి మెయిన్ కెనాల వరకు రూ. 80 లక్షలతో మెటల్ రోడ్ల పనులను ప్రారంభించారు. అనంతరం ముస్లిం పెద్దలు సండ్రకు ఘనంగా శాలువాలతో సన్మానించి, ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. అలానే కాకుండా కల్లూరులో గోపాలకుంట ఏరియాలో సుమారు 40 లక్షల రూపాయలతో ఎస్డిఎఫ్ నిధులతో రామానగరంలో బీసీ కమ్యూనిటీ హాల్కు దాదాపుగా రూ. 25 లక్షలతో భూమి పూజ చేశారు. అనంతరం పిఎస్ఆర్ డిఎంఆర్టి నిధులతో రూ. 29 లక్షల రూపాయలతో సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం ఏరియాలో నిర్మించిన అంతర్గత రహదారులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కల్లూరు పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, కల్లూరు ఏసిపి రామానుజం, రూరల్ సిఐ హనూక్, కల్లూరు ఎస్సై కొండలరావు, కల్లూరు జట్పీటిసి కట్టా అజయ్కుమార్, కల్లూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సింగిశా ప్రసాద్, ముచ్చవరం గ్రామ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వరరావు, వైఎస్. పురం గ్రామ సర్పంచ్ రావి సూర్యనారాయణ, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి, తుమ్మల, భట్టి సారథ్యంలో పదికి పది అసెంబ్లీ స్థానాలు సాధిస్తాం

- తన ఆందోళన నేపథ్యంలోనే కేటీఆర్తో దళితబంధు నాటకం- కొండూరు

తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటి, తుమ్మల, భట్టి సారథ్యంలో పదికి పది అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం ఖాయం అని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. గురువారం పినపాక నుండి సత్తుపల్లి మండలం గంగారం వరకు చేపట్టిన పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా పినపాక, అంబేద్కర్నగర్, కొడవటిమెట్ట, తల్లాడ గ్రామాల్లో కార్యకర్తలు పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా గిరిజన మహిళలు కోలాట నృత్యాలతో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ళలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, నీళ్ళు, నిధులు,



నియామకాలు కేసీఆర్ కుటుంబానికే దక్కాయని 1200 మంది విద్యార్థి అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నుండి సత్తుపల్లి నియోజకవర్గంలో సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వారం రోజుల క్రితం కల్లూరులో దళితబంధు దళితులందరికీ దక్కాలని ఆందోళన చేసిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర భయపడి దళితబంధుపై ఎమ్మెల్యే సండ్ర మంత్రి కేటీఆర్తో దొంగ ప్రకటన చేయించారని, దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా దళితులందరికీ దళితబంధు యూనిట్లు అందజేయాలని లేని పక్షంలో ప్రజలు



రాళ్ళతో దాడులు చేస్తారని కొండూరు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటి సభ్యులు మువ్వా విజయబాబు, తుంబూరు దయాకర్రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకట నారాయణ, ఎర్రి నరసింహారావు, తోట సుజలరాణి, గ్రాండ్ మౌలాలి, కాటేపల్లి కిరణ్, యాసా వెంకటేశ్వరరావు, పోట్రు శ్రీను, మాగంటి శ్రీను, పైడిపల్లి రవి, మోతుకురి శ్రీను, రేగళ్ళ రామారావు బాణోతు నరసింహారావు, షేక్ పాషా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట: కందాళ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :
అనేక ఏళ్ళపాటు అభివృద్ధికి నోచుకోలేని మారుమూల గ్రామాలు సైతం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధికి పర్యాయ పదాలుగా మారాయని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి గురువారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ. కోటి 57.5లక్షలతో రావిచెట్టు తండా, పురుషోత్తమాయిగూడెం, బీటీ రోడ్డు, రూ. 7కోట్ల 12లక్షలతో మేడిదపల్లి గ్రామంలో సీసీబీటీ రోడ్డు, అంతర్గత రహదారులు, మేడిదపల్లి నుండి గోల్తండా, మేడిదపల్లి నుండి బీరోలు వరకు బీటీ రోడ్డు, రూ. 4కోట్ల 5లక్షలతోహస్నాబాద్, బంధంపల్లి, దమ్మాయిగూడెంలో రూ. 1కోటి 20లక్షలతో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం వాంకుడోత్ తండా నుండి మంగ్యాతండా వరకు అదేవిధంగా రూ. 5లక్షలతో హోల్తండా ప్రాథమిక పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ శంఖుస్థాపన చేశారు. పలు మందిరాలకి విగ్రహాలకి విరాళాలు అందజేశారు. తొలుత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాల ప్రోత్సాహం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు మహిళలకు బతుకమ్మ చీరెలు, పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, తహశీల్దార్ పి



రాంప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచులు దేవరం దేవేందర్రెడ్డి, ఆలస్యం నాగేశ్వరరావు, బండ్ల విజయ, సురేష్, వంచర్ల అలివేలు, మంగ, సత్యనారాయణరెడ్డి, భాషబోయిన శైలజ, వీరన్న, బొబ్బిలి భరత్, చంద్రహోల్తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకంటి శశిధర్, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## దళిత బంధు అమలుకు నియోజవర్గంలో స్పెషల్ ఆఫీసర్లు

### నేటి నుండి గ్రామాలలో గ్రామ సభలు

సత్తుపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:
సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు మంజూరు చేయాలనే ఈ బృహోత్తర పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని మండలాల్లో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దళిత కుటుంబాలలో ఈ



పథకం ద్వారా వెలుగులు నింపాలనే ప్రభుత్వం ఆశయం మేరకు ప్రతి మండలానికి ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామాలలో శుక్రవారం నుండి లబ్ధి దారుల ఎ ంపిక కోసం శుక్రవారం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించ తలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పత్రికలకు విడుదలచేశారు. సత్తుపల్లి సభలో మంత్రి కేటీఆర్ నియోజకవర్గ వ్యాప్తంగా దళిత బంధు అమలు చేస్తామని చెప్పిన గంటలోనే సీఎం కేసీఆర్ దళిత బంధు అమలు చేస్తున్నట్లు జీవో విడుదల చేయడంతో పాటు గురువారం లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో ప్రత్యేక అధికారులను కూడా ప్రభుత్వం నియమించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. అన్ని గ్రామాలలో ఈ గ్రామ సభ ద్వారా దళిత కుటుంబాల వివరాలు సేకరించి వారి స్థితి గతులను అధికారులే తెలుసుకుంటారని, దళిత బంధు ప్రక్రియ వేగవంతం అయ్యే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం పట్ల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దళితుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. నేటి నుండి గ్రామాలో లబ్ధి దారుల ఎంపిక కోసం ప్రత్యేక అధికారులు వస్తున్న సందర్భంగా ఆయా మండలలోని అధికారులందరూ అందుబాటులో ఉండి సహకరించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

## గృహలక్ష్మీ ఇళ్ల నిర్మాణానికి అడ్వాన్స్ ఇవ్వండి


సత్తుపల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త:
ప్రభుత్వం గృహలక్ష్మీ పేరుతో ఏర్పాటు చేసిన పథకం వల్ల రూ. 3 లక్షలు ఇస్తామని ప్రకటన చేయడం వల్ల పేదలు ఆ ఇంటి నిర్మాణం చేసుకోలేని పరిస్థితి నెలకొందని, ముందుగా కొంత డబ్బును అడ్వాన్స్గా ఇస్తే పేద వాడు ఇల్లు నిర్మాణం మొదలు పెట్టడానికి ఉపయోగపడుతుందని తెలుగుదేశం పార్టీ , ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు



బొంతు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు అర్హత పత్రాలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటే పేద వాళ్లు అప్పుల పాలు అవడం తప్ప సొంతింటి కల నెరవేరదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో గృహలక్ష్మీ పేరుతో అధికారులు పత్రాలు ఇచ్చి హడావిడిగా పనులు మొదలెయ్యాలని అ ధికారులు చె ప్పడంతో లబ్ధిదారులు అయోమయంలో పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షలు మూడు విడతలలో ఇచ్చే సొమ్మును మొదటి విడతలో మెటీరియల్ కోసం కొంత నగదును అందజేయాలని, గతంలో మొదటి విడుతలో ప్రభుత్వాలు డబ్బులు సమకూర్చాయని, అదే పద్ధతిలో లబ్ధిదారులకు కొంత నగదును అందించాలని బొంతు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శివాలయం పూజారి మృతి

తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త
తల్లాడలోని శివాలయం పూజారి నుదురుపాటి ప్రసాద్ శర్మ (68) మృతిచెందారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రసాద్ శర్మ ఎంతో కృషిచేశారు. ఎంతో సౌమ్యుడిగా ప్రసాద్ శర్మ మరణంతో తల్లాడలో విషాదం అలుముకుంది.



## పిండిప్రోలు ఆణిముత్యాలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త :
కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని పిండిప్రోలు గ్రామానికి చెందిన పప్పుల రాజ్కుమార్, కటోజు మోహనాచారి, గోకినపల్లి ఊహిక లు పోలీస్ కొలువులను సాధించారు. వీరిని పలువురుఅభినందించారు.

# అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి: తుమ్మల

## -పాలేరులో కాంగ్రెస్‌ను 50వేల మెజార్టీతో గెలిపించాలి: రాయల

*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యతను ప్రజలు తనకు అవకాశం ఇచ్చి, మరొక సారి తనను ఆశీర్వదించాలని మాజీ మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. నా అభిమతం ఎప్పుడు ప్రజల సంక్షేమమేనని, నా రాజకీయ లక్ష్యం నెరవేరే వరకు నేను పోటీ చేస్తానని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను గురువారం సుర్దేపల్లి, మూటాపురం గ్రామాలలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావుతో కల్సి మాజీ మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వారికి కాంగ్రెస్ శ్రేణులు, తుమ్మల అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సభలలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి నీళ్ళను పాలేరుకు తెచ్చేందుకు నేను రాజకీయాలలో ఉన్నానని ఆయన అన్నారు. మొన్నటి ఎన్నికలలో నేను గెల్చి ఉన్నట్లయితే గోదావరి నీళ్ళను పాలేరుకు తెచ్చి రాజకీయాల నుంచి విరమించుకునే





వాడినని ఆయన చెప్పారు. ప్రజల బాధలు తెలియని కొంతమంది వ్యక్తులు రాజకీయాలలో ఉన్నారని ఆయన అన్నారు. తాను ఏరాజకీయ పార్టీలో ఉన్నా ఆపార్టీ కోసం ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎన్నికలు దగ్గర ఉన్న సమయంలో పథకాలను ప్రారంభించేది వాళ్ళ స్వార్థం కోసమేనని ఆయన విమర్శించారు. దేశాన్ని అభివృద్ధి చేందే విధంగా తీర్చిదిద్దిన కుటుంబం రాహుల్‌గాంధీ కుటుంబం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను కాంగ్రెస్ లోకి ఆహ్వానించిందని ఆయన చెప్పారు. ప్రజల బాధలు తీర్చే కాంగ్రెస్ పార్టీని ఎన్నికలలో గెలిపించాలని ఆయన కోరారు. టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని యాభైవేల మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్‌కు పార్టీకి కంచుకోట అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలకు చరమగీతం పాడాలని ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, ముత్తినేని వీరయ్య, గూడవల్లి రామబ్రహ్మం, కడియాల శ్రీనివాసరావు, కడియాల నరేష్, గుడిమళ్ళ మధు, మోహన్‌రావు, నంబూరి ప్రసాదు, చావ రమేష్, గరిడేపల్లి రామారావు, ఆర్.బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఎస్‌కే.ఖాజా, జెర్రిపోతుల సత్యనారాయణ, సూరపనేని రామకృష్ణ, గడిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## యువకులు త్యాగాలతో సమాజం మార్చాలి




*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
యువకులు త్యాగాలు చేసి సమాజాన్ని మార్చాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మనోహరరాజు పిలుపు నిచ్చారు. త్యాగాలు చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే ఉద్యోగాలు లభించక యువకులే అన్యాయానికి గురైనారని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి లోని పగడాల వెంకన్న, కేవిఎల్ నగర్ (సీతారామ ఫంక్షన్‌హల్) నందు పివైఎల్ జిల్లా ఎనిమిదవ మహసభలు జరిగాయి. తొలుత అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సభలో మనోహరరాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో లక్షల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉంటే వేలల్లో భర్తీ చేసారని ఆయన చెప్పారు. 5లక్షల మంది అభ్యర్దులు ఉంటే 5వేల డిఎస్సీ పోస్టులు వేసారని ఆయన చెప్పారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం మోసం చేసిందని ఆయన విమర్శించారు. పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ ప్రదీప్ మాట్లాడుతూ సమాజంలోని అన్యాయాలు, అక్రమాల పై యువకులు పోరాడాలని ఆయన చెప్పారు. ప్రజలను యవత చైతన్యపర్చాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు సివై పుల్లయ్య, డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ య్య, ఏఐపికేఎస్ జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, పివోడబ్లూ ్ల్యు జిల్లా కార్యదర్శి జాన్సీ, ఇఫ్టూ ్టు జిల్లా నాయకులు పగిడికత్తుల రామదాసు, ఆర్.శివలింగం ప్రసంగించారు. అనంతరం, పివైఎల్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్‌వి రాకేష్, నాయకులు ప్రేమ్‌సింగ్, భరత్, చందు, ధరన్, నరేష్, మధు, అరుణ్‌కుమార్, కామేష్ పాల్గొన్నారు.

## పాలేరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తా

*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్ధిగా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానని టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు తెలిపారు. గురువారం టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జా ్ఞనేశ్వర్‌రావుకు ఆయన ధరఖాస్తును అందచేసారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బైరవునిపల్లి గ్రామంకు చెందిన తనకు పాలేరు అసె ంబ్లీ నుంచి టిడిపి తరపున పోటీ చేసేందుకు బిఫామ్ ఇవ్వాలని ఆయన కోరారు. తనకు టిడిపి పార్టీ టిక్కెట్

# ఇపిఎస్ పెన్షనర్‌లకు కనీస పెన్షన్‌ను రూ.9,500 ఇవ్వాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*
ఇపిఎస్ పెన్షనర్‌లకు కనీస పెన్షన్‌ను రూ.9,500 ఇవ్వాలని ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏటుకూరి రామారావు అధ్యక్షోపన్యాసం చేస్తూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఉద్యోగుల సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పెన్షన్‌ను పునరుద్దరించాలని ఆయన చెప్పారు. పెన్షనర్‌ల హెల్త్ స్కీమ్‌ను పటిష్టంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ఇపిఎస్ పెన్షనర్‌ల సమస్యల పరిష్కారానిక నవంబర్‌లో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పెన్షనర్‌లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. అలాగే, ఈ నెల 12వ తేదీన చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్‌ల సంఘం నాయకులు చిట్లా భాస్కరరెడ్డి, మానుకొండ దుర్గారావు, మంకెనపల్లి నర్సింహారావు, దాసరి స్వామినాథం, ఏలూరి కోదండరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, తోట రామయ్య, షేక్.బాషా, ముత్తయ్య, బాబు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి:సంతోష్‌కుమార్

*కరకగూడెం,ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ ఆధ్యక్షతన గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పినపాక నియోజక వర్గ కన్వీనర్ టీపీసీసీ సభ్యులు డా.చందా సంతోష్ కుమార్,ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబి డైరెక్టర్ హజరై ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ..రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని గెలిపించు కోవాలని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజలకు అర్ధమైయ్యేల వివరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలు వర్తింప



చేస్తుందని అన్నారు.అవి 1 మహాలక్ష్మి స్కీమ్..మహిళలకు ప్రతినెల 2 వేల రూపాయల సాయం,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.5 వందలకే వంటగ్యాస్ సిలిండర్.2 రైతుభరోసా..రైతులు, కౌలు రౌతులకు ఏటా రూ.15వేల పెట్టుబడి సాయం,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ 12వేలు సాయం,వరిపంటకు ప్రతి కింటాకు రూ.500 బోనస్.3 గృహ జ్యోతి.. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు.4 ఇందిరమ్మ ఇళ్లు..ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానాకి 5లక్షల సాయం, ఉద్యమకారుల చదరపుగజాల స్థలం కేటాఇంపు.5 యువ వికాసం.. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు..ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నే షనల్ స్కూల్స్.6 చేయూత..నెలకు 4 వేల చొప్పున పింఛన్,10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కల్పిస్తామని అదే విదంగా రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరే షన్,ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌లలో ప్రవేశ పెట్టనున్న పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు..

# బాణాపురానికి చెందిన ముగ్గురికి పోలీస్ ఉద్యోగాలు

*ముదిగొండ,అక్టోబర్ 5, ప్రభాతవార్త :*
పోలీస్ నియామక పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడిన సంగతి విధితమే పోలీస్ శాఖ పరీక్షా ఫలితాలలో ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామానికి చెదిన ముగ్గురు యువకులు కానిస్టేబుల్‌గా ఎంపికైయ్యారు. సివిల్ కానిస్టేబుల్‌గా బెందు వీరబాబు, ఏఆర్‌లో జంగం పవన్, బెటాలియన్‌లో మరికంటి మురళిలు కానిస్టేబుల్‌గా ఎంపికైయ్యారు. సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన బెందు వీరబాబు ఆర్మీలో దేశానికి సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ చేసి పట్టుదలతో చదివి పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించాడు. నిరుపేద కుటుంబం నుండి తండ్రి లేకపోయినా పట్టుదలతో చదివి లక్ష్యానికి పేదరికం అడ్డు







కాదని ఒక కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉద్యోగాలని సాధించారు. ఒకరు ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగాలు సాధించారు. బెటాలియన్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన మరికంటి మురళి తన లక్ష్యం ప్రభుత్వం ఉద్యోగం పొందడంగా పెట్టుకొని నిరంతరం దానికోసం శ్రమించి చివరికి లక్ష్యాన్ని చేరుకున్నాడు. బాణాపురం గ్రామంలో యువత చదువుకు చాలా ప్రాధాన్యత ఇవ్వటమే కాక ప్రతి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లో కచ్చితంగా బాణాపురం యువతకు ఉద్యోగాలు వస్తాయని మండల స్థాయిలో చర్చ నడుస్తుంది. ఇప్పటికే బాణాపురం గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు 45 నుండి 50 మధ్యలో ఉండొచ్చని అంచనా గ్రామంలో ముగ్గురు పోలీస్ శాఖల ఉద్యోగాలు పొందడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# సకల జనుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతోందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మైనార్టీ బంధు-120 పథకం ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పువ్వాడ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెలంగాణ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్షియల్ కార్పొరేషన్(టీఎస్ఎంఎఫ్‌సీ) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అందిస్తున్న డ్రైవర్ కం ఓనర్ పథకం ద్వారా మంజూరైన రెండు కార్లను పంపిణీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వచ్చిన ఖమ్మంకు మంజూరైన 400 కుట్టుమిషన్‌లను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలన, తెలంగాణలో హిందూ, ముస్లిం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందన్నారు. మైనార్టీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి క్యాబ్స్ వాహనాలు, వందశాతం సబ్సిడితో రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సెక్యులర్ వైఖరి, తెలంగాణలో మత సామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్రం తెలంగాణ స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు చేయలేదని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం మళ్ళీ మనకు అందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంను, కేసీఆర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, జెడ్పీటీసీ ప్రియాంక, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, పాకాలపాటి విజయనిర్మల, ఆలియ, మక్బూల్, చిరుమామిళ్ళ లక్ష్మి, దాదే అమృతమ్మ, పగడాల శ్రీవిద్య, వలరాజ్, పాలేపు విజయ, ఆషిఫ్, ఖమర్, తాజ్‌ఉద్దీన్, నాగులమీరా, షేక్ షకీన, ఇస్హాక్, తౌసిఫ్, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





## దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు అమలవుతాయని, అధికారం వచ్చిన 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ జరుతుందని ప్రజలను ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, సోడి చలపతి, లంకా శివ, కనుబుద్ది దేవా, సోడి చంటిబాబు, బండిరేవు గ్రామస్తులు గొల్లపూడి కొరయ్య, గంగారాం, బండి రమేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 11.96 లక్షల ఓటర్లు



### ఓటర్ల తుది జాబితా విడుదల
### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వెల్లడి

ఖమ్మం, అక్టోబర్ 3, ప్రభాతవార్త : జిల్లాలో 5నియోజకవర్గాలకు సంబంధించి 11 లక్షల 95వేల 293మంది ఓటర్లు ఉన్నారని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ గురువారం అన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు ఆయన తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 11,96,293మంది ఓటర్లు ఉండగా, ఖమ్మం నియోజకవర్గంలో 3,15,726మంది, పాలేరు నియోజకవర్గంలో 2,32,606మంది, మధిర నియోజకవర్గంలో 2,18,585మంది, పాలేరు నియోజకవర్గంలో 2,32,606 మంది మధిర నియోజకవర్గంలో 2,18,585 మంది, వైరా నియోజకవర్గంలో 1,90,755 మంది, సత్తుపల్లి నియోజక వర్గాల్లో ఇపి రేషియో 693, జెండర్ రేషియో 1061, ఎన్ఆర్ఐ ఓటర్లు 146మంది, సర్వీస్ ఓటర్లు 682 మంది, పీడబ్ల్యుడి ఓటర్లు 26968 మంది, 80సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 16761, 18-19సంవత్సరాల వయస్సు గల ఓటర్లు 44204 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబితాను కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీల నార్థం అందుబాటులో ఉంచినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితా పెన్‌డ్రైవ్‌లను ఆయన అందజేశారు. జిల్లాలో 822 లోకేషన్లలో 1455పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో ఇంకా ఎవరైనా అక్టోబర్ 1,2023 నాటికి 18సంవత్సరాలు నిండి, ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు ఓటరుగా నమోదు కావాలన్నారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీనివాస్, బిజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్‌పి విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి పొన్నం వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి లింగబోయిన సతీష్, టీడీపీ పార్టీ ప్రతినిధి కె కరుణాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సీహెచ్ నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆల్ పెన్షనర్స్ నిరసన, మోమోరాండం సమర్పణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఐఆర్ 15 పర్సెంట్ ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీకి పెన్షన్లు ఇవ్వాలని, 1.7.2023 నాటి నుండి ఐఆర్‌ను అమలు పరచాలని తదితర డిమాండ్స్‌తో కూడిన ప్ల కార్డులను చేతబుని ఆల్ పెన్షనర్ కార్యాలయం నుండి తాత గుడిసెంటరు మీదుగా మోటార్ సైకిల్‌పై ర్యాలీగా బయలుదేరి నినాదాలతో సబ్ కలెక్టర్ కార్యాలయముకు చేరి నిరసన ప్రదర్శనతో వెళ్ళి సమస్యలతో కూడిన మెమోరాండమును భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్‌కి అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి కెవిఎస్ఎల్‌వి ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ, జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావుల నాయకత్వంలో ప్రతినిధి బృందం మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మంగీలాల్ మాట్లాడుతూ.. మీరు సమర్పించిన ఈ మెమోరాండమును ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పంపుతామని తెలిపారు. ముందుగా ర్యాలీకి మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, బద్రీనాథ్, ఎస్.రాజబాబు, ఐ.వి.సత్యనారాయణ, డి.వెంకటేశ్వర్లు, డిఎస్ఎన్ రెడ్డి, అక్కయ్య, సుబ్బయ్య చౌదరి, విజయలక్ష్మి, జి.నాగరాజు, దుర్గాప్రసాద్, అజయ్‌కుమార్, ఆర్.రమణారావు,, జివి మణ తదితరులు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.